



# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com



20

## కామారెడ్డి


శనివారం 12 ఆగస్టు 2017




బిక్కనూరులో కోదండరాంను అరెస్టు చేస్తున్న పోలీసులు

టీఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

విద్యార్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు

# రణరంగం

- యాత్రను అడ్డుకునేందుకు తరలివచ్చిన టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు
- కోదండరాం రాకముందే కామారెడ్డిలో శిబిరం కూల్చివేత
- పలుమార్లు ఇరువర్గాల మధ్య తీవ్ర తోపులాట, ఘర్షణ
- కోడిగుడ్లు, టమాటలు, కుర్చీలతో దాడి
- విద్యార్థి సంఘాల నాయకులు, పోలీసులకు గాయాలు
- బస్వాపూర్ వద్ద కోదండరాంను అడ్డుకున్న టీఆర్ఎస్ నేతలు, పోలీసులు
- టీఆర్ఎస్ అధికారాన్ని సొంత ప్రయోజనాలకు వాడుకుంటోంది : కోదండరాం
- జేఏసీ నేతలే రెచ్చగొట్టారన్న టీఆర్ఎస్
- నేడు జిల్లా బంద్‌కు పిలుపునిచ్చిన టీజేఏసీ

టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో చేపట్టిన అమరవీరుల స్ఫూర్తి యాత్ర కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రణరంగంగా మారింది. టీఆర్ఎస్ నాయకులు రైతుల ముసుగులో మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకొని అడ్డుకునే ప్రయత్నం చేయగా.. పోలీసులు వారిని నివారించడంతో టెంట్లను, మైక్ సెట్, ఫ్లెక్సీలను, స్పీకర్లను ధ్వంసం చేశారు. హాజరైన విద్యార్థులను కాళ్లతో తంతు, పిడిగుద్దుల వర్షం కురిపిస్తూ.. కుర్చీలు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. కాగా కోదండరాంను భిక్కనూరులోని బస్వాపూర్ వద్ద టీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో పోలీసులు అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించారు. దాడికి నిరసనగా శనివారం జిల్లా బంద్‌కు టీజేఏసీ పిలుపునిచ్చింది.


8




ఘటనలో తలకు గాయాలైన టీజేవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్

## జాడలేని ఐకేపీ ఉపకార వేతనాలు

- మూడేళ్లుగా ఎదురు చూపులు
- ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామంటున్న అధికారులు
- జిల్లాలో ఉపకార వేతనాల కోసం ఎదురు చూస్తున్న స్వయం సహాయక మహిళా గ్రూపుల సభ్యులు


2


పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగానే

## రసీదు తీసుకోవాలి

- రసీదు తీసుకుంటే ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే అవకాశం ఉంది
- లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ రాజ్‌కుమార్


20


## కొత్త రేషన్ కార్డులెప్పుడో..!




- జిరాక్స్ పత్రాలే ఆహార భద్రత కార్డులు
- త్వరలోనే ఈ పాస్ విధానం జిల్లాలో అమలు
- బోగస్ కార్డుల ఏరివేత ముమ్మురం
- నిరాశ నిస్పృహలో లబ్ధిదారులు


20


బోగస్ రేషన్ కార్డులను తొలగించేందుకు అన్ని రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీలో ఈ-పాస్ విధానాన్ని అమలు చేయాలని పౌర సరఫరాల శాఖ భావిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ పాస్ విధానం అమలు చేస్తామని.. ఆ తర్వాతే కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిర్వహిస్తామని ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఆధార్ సంఖ్యతో కార్డుల అనుసంధానం చేపట్టి బోగస్ కార్డులు ఏరివేసి నూతన కార్డులు ఇస్తామని ప్రకటించారు. తర్వాత శాఖాపరమైన జాప్యం జరిగి అప్పటి నుంచి ఇప్పటి వరకు కార్డుల విషయంలో అతీగతి లేకుండాపోయింది.

## ఇంటర్వ్యూ Interview

# ఎరువుల కొరత లేదు

**ఎన్ ఎన్ రత్న, ఏడీఏ, ఎల్లారెడ్డి**



**'డివిజన్ పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కల్గకుండా చూస్తున్నాం. అవసరమైన ఎరువులన్నీ అందుబాటులో ఉన్నాయి. కొరత ఏమీ లేదు. డివిజన్ పరిధిలో అధికంగా వరి, మొక్కజొన్న పత్తి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా.. పరిష్కరించేందుకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటున్నారు..' అని ఎల్లారెడ్డి ఏడీఏ ఎన్ఎన్ రత్న తెలిపారు. 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను ఎన్ఎన్ రత్న వెల్లడించారు..**

**ఆంధ్రజ్యోతి :** ఎల్లారెడ్డి వ్యవసాయశాఖ పరిధిలోకి ఏయే మండలాలు వస్తాయి ?

**ఏడీఏ :** ఎల్లారెడ్డి వ్యవసాయశాఖ పరిధిలోకి ప్రస్తుతం నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి, తాడ్వాయి, సదాశివనగర్, రామారెడ్డి మండలాలు వస్తాయి.

**ఆంధ్రజ్యోతి :** ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఎన్ని ఎకరాల సాగుకోసం ప్రతిపాదనలు పంపించారు ?

**ఏడీఏ :** ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు గానూ 72 వేల ఎకరాలలో పంటల సాగుకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

**ఆంధ్రజ్యోతి :** డివిజన్ పరిధిలో ఏయే పంటల సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు ?

**ఏడీఏ :** డివిజన్ పరిధిలో వరి, మొక్కజొన్న, జొన్న, పత్తి, పెసర, మినుము, కంది, చెరకు తదితర పంటల సాగుకు ఎక్కువగా రైతులు మొగ్గు చూపుతున్నారు.

**ఆంధ్రజ్యోతి :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో డివిజన్ పరిధిలో ఎన్ని ఎకరాలలో పంటలు సాగు అవుతున్నాయి ?

**ఏడీఏ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తమ పరిధిలో 57వేల 402 ఎకరాలలో రైతులు పంటలను సాగు చేస్తున్నారు.

**ఆంధ్రజ్యోతి :** మీ పరిధిలో ఏయే పంటలను రైతులు సాగు చేస్తున్నారు ?

**ఏడీఏ :** తమ పరిధిలో వరి 24వేల 914, మొక్కజొన్న 29వేల 337, జొన్న 28, పెసర, మినుములు, కంది, చెరుకు, తదితర పంటలు కలిపి 2123 ఎకరాలలో మొత్తం 57 వేల 402 ఎకరాలలో రైతులు పంటలను సాగు చేస్తున్నారు.

**ఆంధ్రజ్యోతి :** పంటల సాగుకోసం ఎరువులకు ప్రతిపాధనలను పంపించారా ?

**ఏడీఏ :** మా పరిధిలో పంటల సాగు కోసం 12వేల మెట్రిక్ టన్నుల ఎరువులను ప్రతిపాధనలు పంపించాం.

**ఆంధ్రజ్యోతి :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఏయే ఎరువులు వచ్చాయి ?

**ఏడీఏ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కి యూరియా 4200, కాంప్లెక్స్ 6వేలు, పొటాష్ 1800 మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చాయి.

**ఆంధ్రజ్యోతి :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత ఏమైనా ఉందా ?

**ఏడీఏ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. రైతులకు అవసరమైన అన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

**ఆంధ్రజ్యోతి :** వరిపంటకు ఏయే తెగుళ్ల ఆశిస్తున్నాయి? నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి ?

**ఏడీఏ :** డివిజన్ పరిధిలో వరి పంట ప్రస్తుతం వివిధ దశల్లో ఉంది. ప్రధానంగా వరిని మోగిపురుగు తెగులు ఆశిస్తోంది. దీన్ని అరికట్టేందుకు కార్‌టాప్ హైడ్రోఫ్లోరైడ్ 400 గ్రాముల చొప్పున ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**- ఎల్లారెడ్డి టౌన్**



### జాడేలేని ఐకేపీ

# ఉపకార వేతనాలు



- మూడేళ్లుగా ఎదురు చూపులు
- ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామంటున్న అధికారులు

**ఆంధ్రజ్యోతి ఫోకస్**

**కామారెడ్డి:** స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల పిల్లలకు చదువు కోసం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఉపకారవేతనాలను మంజూరు చేస్తుంది. నెలకు రూ.100 చొప్పున ఏడాదికి రూ.1200లను మహిళాసంఘాల సభ్యుల పిల్లల కోసం నిధులను విడుదల చేస్తుంది. కానీ మూడేళ్ల నుంచి ఉపకారవేతనాలను ప్రభుత్వం మంజూరు చేయడం లేదు. ఆమాద్మీ బీమాయోజన, అభయహస్తం, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో 18,232 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ పథకాల్లో చేరిన మహిళాసభ్యుల పిల్లలకు మాత్రమే ఉపకార వేతనాలు వస్తాయి. 2009 నుంచి ఇందిరా క్రాంతి పథంలో అర్హత గల ఎస్‌హెచ్‌జీ మహిళలకు ప్రతీ ఏడాది ఉపకార వేతనాలను ఇస్తున్నారు. ఇలా ప్రతీ ఏడాది రూ.2.05 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. కాని 2015-16, 2016-17 రెండేళ్ల నుంచి ఉపకారవేతనాలు రాలేదు. ఈ ఏడాది 2017-18కి కూడా ఇంత వరకు ఈ ప్రక్రియ ప్రారంభమే కాలేదు. ప్రస్తుతం 2015-16 ఏడాదికి సంబంధించిన సభ్యుల వివరాలను జిల్లా డీఆర్‌డీఏ అధికారులు కంప్యూటర్‌లో నమోదు చేస్తున్నారు. అందులో ఇప్పటి వరకు 15,346 మంది వివరాలను నమోదు చేశారు. మిగత వారి వివరాలను నమోదు చేస్తున్నారు. ఆయ ఏడాదికి సంబంధించిన అన్ని వివరాలను నమోదు చేసిన తర్వాత జాబితాను సెర్ప్‌కు పంపుతారు. వాటికి సంబంధించిన నిధులు వచ్చిన తర్వాత మరో ఏడాది సంఘాల సభ్యుల పిల్లల వివరాలను పంపాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది. గత ఏడాది మార్చి నెలలో 2014-15 సంవత్సరానికి సంబంధించిన 30 లక్షల ఉపకార వేతనాల డబ్బులను కొంత మంది ఏపీఎంలు పక్కదారి పట్టించారని ఆరోపణలు ఉన్నాయి, వీరిపై విచారణ కొనసాగుతోంది.

**● నిధుల మంజూరులో జాప్యం ఎందుకో ?**

డీఆర్‌డీఏ ఐకేపీ స్వయం సహాయక సంఘాల లోని మహిళల పిల్లలకు వచ్చే ఉపకారవేతనాల మంజూరులో తీవ్ర జాప్యం ఎందుకు జరుగుతుందోనని మహిళాసంఘాల సభ్యులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం 10వ తరగతి లోపు చదివే పిల్లలకు ఏ ఏడాదివి ఆ ఏడాదే ఇవ్వాలి. పిల్లలు చదువుకునే టప్పుడే వారికి ఉపకారవేతనాలు వస్తే వారికి ఉపయోగపడతాయి. పిల్లల పుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు తదితర వాటికి వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపకారవేతనాలు సక్రమంగా రాకపోవడంతో చాలా మంది విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్‌లో కూడా చేరారు. పలువురు సభ్యులు మృతి చెందుతున్నారు. వారి పిల్లలకు సంబంధించిన ఉపకార వేతనాలు పక్కదారి పట్టే అవకాశం ఉంది. నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండడంతో మహిళలు వాటి కోసం ఎదురు చూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 2 మండలాలు, ఒక మున్సిపాలిటిలో అర్హత పొందిన మహిళలు 21,212 మంది ఉన్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన ఉపకార వేతనాలకు అర్హత పొందిన మహిళలు వివరాలు గత రెండు సంవత్సరాల క్రితం తీసినవి మాత్రమే ఉన్నాయి. గత ఏడాది, ఈ ఏడాదికి సంబంధించిన వివరాల ఊసే లేదు. దీంతో సంఘాల సభ్యులు నిధుల కోసం ఎదురు చూస్తున్నారు.

**నిధులు వస్తేనే పంపిణీ..**

ప్రభుత్వం నుంచి మహిళ సంఘాల పిల్లలకు ఉపకారవేతనాల నిధులు వచ్చిన వెంటనే అర్హత గల వారికి పంపిణీ చేస్తాం. రెండేళ్ల క్రితం స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్ల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేశాం. త్వరలోనే వారి వివరాలను సెర్ప్‌కు పంపిస్తాం. అక్కడి నుంచి అనుమతి వచ్చిన వెంటనే పంపిణీ చేస్తాం.

**- చంద్రమోహన్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ, కామారెడ్డి**

# నత్తనడకన రోడ్డు విస్తరణ పనులు

**● రెండు సంవత్సరాలు గడుస్తున్నా.. పూర్తి కాని పనులు**

**జరదేఖో**



అసంపూర్తిగా రోడ్డు పనులు

**పిట్లం :** ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించే లక్ష్యంతో రోడ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తోంది. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం 2015-16లో పిట్లం -మద్దెల్‌చెరువు డబుల్ రోడ్డు విస్తర్ణకు రూ. 25కోట్ల ను మంజూరు చేసింది. రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటి వరకు కల్వర్టు పనులు కూడా పూర్తిస్థాయిలో కాంట్రాక్టర్ చేపట్టలేకపోయారు. పిట్లం - మద్దెల్‌చెరువు రోడ్డంత గుంతల మయంగా మారడంతో ప్రయాణీకులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. గత సంవత్సరంలో కల్వర్టు పనులు కాంట్రాక్టర్ అసంపూర్తిగా చేసి వదిలేశారు . రోడ్డు విస్తరణ పనులు కొనసాగకపోవడంతో ద్విచక్ర వాహనదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై దుమ్ము, దూళీతో అవస్థ లు పడుతున్నారు. ఈ రోడ్డు గుండా ప్రతి నిత్యం వందలాది సంఖ్యలో ద్విచక్రవాహనాలు, భారీ వాహనాలు రాకపోకలను కొనసాగిస్తుంటాయి. సరిహద్దు రాష్ట్రాల నుండి వాహనాలు ఉమ్మడి జిల్లాలకు వెళ్తుంటాయి. రోడ్డు విస్తరణ పనులను రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 2016 సంవత్సరంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. కానీ రెండేళ్లుగా పనులు పూర్తికావడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పిట్లం సరిహద్దు నుండి మద్దెల్ చెరువు 16 కిలోమీటర్ల పనులు కొనగసాగడం లేదని ఇపట్నికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ధ్యాస దీపారాధన ఏకాగ్రతకు శ్రేష్ఠం

**ఆధ్యాత్మికం**



**నర్సింహచార్యులు, వేదపండితులు**

**నిజామాబాద్ కల్చరల్:** దైవరాధనలో భగవంతుని ముందు కూర్చున్నప్పుడు ఏకాగ్రత ఎంతో అవసరం. ఆ ఏకాగ్రత ద్యాస దీపారాధనతోనే కలుగుతోంది. భక్తులు ఎంత సాధన చేసిన చెంచలమైన ఈ మనస్సు అటూ ఇటూ పరుగులు పెడుతోంది. దృష్టిని పర మాత్మవైపు కేంద్రీకరించనివ్వదు. దాన్ని కట్టడి చేయడానికి మనస్సును దేవునియందు లగ్నం కావడానికి పరమాత్మపైన ధ్యానం ఉండేలా చేసేది ధ్యాన దీపం. దీనినే నిశ్చలదీపంతో పిలుస్తారు. ముఖ్యంగా ఇంటిలోని పూజ మందిరంలో గాలి ప్రసరించకుండా ఉండే ప్ర దేశం చూసుకొని దీపారాధన చేయాలి. అటువంటి వాతావరణంలో దీపం నిశ్చలంగా ఉంటుంది. ఆ నిశ్చల దీప సమక్షంలో కూర్చున్నప్పుడు మన మనస్సు లగ్నమై ఏకాగ్రత కలిగిస్తుంది.

## పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి



**● జాన్‌సుభాకర్, టీఎన్జీవోస్ అధ్యక్షుడు, పోచంపాడ్**

**బాల్కొండ:** ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెంచిన ఫిట్‌మెంట్ అమలుకు వెంటనే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలి. జూలైలో ఏర్పాటు చేయాల్సి ఉండగా నేటికీ కమిటీని నియమించలేదు. అదే విధంగా 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఎను విడుదల చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఉద్యోగులకు కారుణ్య నియామకాలను నెల రోజుల్లో అందించాలి. కారుణ్య నియామకాల్లో సంవత్సరాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రిటైర్డ్ ఉద్యోగులకు నెల రోజుల్లో అన్ని బెనిఫిట్లు అందేలా చర్యలు తీసుకోవాలి.

# పనిభారం ఎక్కువ.. వేతనం తక్కువ

● ఏళ్లు గడుస్తున్నా.. తపాలా శాఖలో మారని పరిస్థితి

**మద్నూర్ :** గ్రామీణ తపాలశాఖ లో ఏళ్ల తరబడి వేల మంది పనిచేస్తున్నారు. గతంలో వీరు కేవలం ఉత్తరాలను బట్వాడ చేయడం , మని ఆర్డర్‌లను పంపిణీ చేయడం చేస్తుండే వారు. ఆనాటి నుంచి నేటికి అతి తక్కువ వేతనాలకు పనిచేసే వారు కేవలం తపాలాశాఖ ఉద్యోగులే. దేశవ్యాప్తంగా 15500 మంది ఉద్యోగులు గ్రామీణా ప్రాంతాల్లో 2,70,500 మంది ఉద్యోగులు పనిచేసున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 30సం.ల నుంచి పనిచేస్తున్నప్పటికి వీరి జీతం 8వేలే నాటి కన్న ఇప్పుడు పనిభారం అదికమైంది.వేతనం మాత్రం అంతే ఉంది. ఇప్పుడు ఉత్తరాల బట్వాడాతో పాటు ఉపాధి కూలీల కూలీ డబ్బులను పంపిణీ చేయడంతో పాటు నెల, నెల వికలాంగులకు, వృద్ధులకు, వితంతువు ఫించన్లు ఇచ్చే బాధ్యత కూడా వీరికే అప్పగించారు. దీంతో వీరిపై పనిభారం ఎక్కువైంది.వీరి తరువాత వచ్చిన ఉపాధి క్షేత్ర సహాయకులకు పెరిగింది. కానీ తపాల ఉద్యోగులకు పనిభారం పెంచినప్పటికి వీరి వేతనాలు పెంచకపోవడంతో పనిచేసే వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు ఉన్న ఉద్యోగం వదులుకోలేక,వచ్చిన వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.



మద్నూర్‌లోని పోస్టాఫీసు

# విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె క్రిష్ణాగౌడ్

**తాడ్వాయి:** సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె క్రిష్ణాగౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17న గ్రామ గ్రామాన జాతీయ పథాకాలు ఎగురవేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో దొంగ నోట్లను నిర్మూలించేలా చర్యలు తీసుకుందన్నారు. పెద్ద నోట్ల రద్దుతో ఉగ్రవాదుల కార్యకలాపాలు తగ్గించడానికి ప్రధాని నరేంద్రమోదీ తీవ్రంగా కృషి చేశారన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వ పాలనను అందరు స్వాగతిస్తున్నారని రాష్ట్రంలో సైతం రాబోయే రోజుల్లో బీజేపీ పాలన రాబోతుందన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ బాసిత్‌కు సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు షేర్‌బద్దం రమణరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రావు, నాయకులు హోటల్ శ్రీను, రవీందర్‌రావు, జైపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, రమేష్, సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు మెమోరండం అందజేస్తున్న బీజేపీ నాయకులు

# దేవునిపల్లిలో మహిళ దారుణ హత్య

● తనయుడిపైనే అనుమానం ● సంఘటన స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న దేవునిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్

**కామారెడ్డి:** మండలంలోని దేవునిపల్లిలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. ఇంట్లోనే గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత పదునైన కత్తితో దాడి చేసి హత్య చేశారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దేవునిపల్లికి చెందిన నోముల వెంకటలక్ష్మీ (60) అనే మహిళ కొడుకు సత్యనారాయణతో కలిసి ఉంటుంది. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. గురువారం పనికి వెళ్లిన కుమారుడు రాత్రి ఇంటికి వచ్చే సరికి తల్లి వెంకటలక్ష్మీ హత్యకు గురైందని దేవునిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని దేవునిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్, డీఎస్పీ ప్రసన్నరాణిలు సందర్శించి హత్య కేసు వివరాలను తెలుసుకున్నారు. మహిళను హత్య చేయాల్సిన అవసరం ఎవరికి లేదని తనయుడి పైనే పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హత్య కేసును నమోదు చేసుకొని హత్యకు గల కారణాలను తెలియరాలేదని విచారణలో వివరాలు తెలిసే అవకాశం ఉందని డీఎస్పీ ప్రసన్నరాణి తెలిపారు. దేవునిపల్లిలో మహిళ హత్య గురైన విషయం శుక్రవారం వెలుగులోకి రావడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శవాన్ని చూశారు. హత్యను తనయుడే చేశాడని స్థానికులు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు

**గాంధారి:** మండల కేంద్రంలోని పలు దుకాణాలు, హోటళ్లను శుక్రవారం ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాకు చెందిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, గాంధారి పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. కిరాణ షాపుల్లోని కిరాణ వస్తువుల షాంపిల్స్‌ను సేకరించి అనంతరం వివిధ హోటళ్లు, స్వీట్‌హోమ్‌ల స్వీట్స్‌లతో పాటు అయిల్‌ను షాంపిల్‌గా తీసుకెళ్లారు. వీటిని ల్యాబ్‌కు పంపించి వచ్చిన రిపోర్టును బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని నాగరాజు పేర్కొన్నారు. ఆయన వెంట ఏఎస్సై గంగాధర్‌గౌడ్ తదితరులున్నారు.


కిరాణా షాపులో తనిఖీలు చేస్తున్న అధికారులు

# 'స్త్రీ నిధి రుణాలను రెగ్యూలర్‌గా చెల్లించుకోవాలి'

**తాడ్వాయి:** స్త్రీ నిధి రుణాలు రెగ్యూలర్‌గా చెల్లించుకోవాలని ఐకేపీ జోనల్ మేనేజర్ విజయభాస్కర్ తెలిపారు. మండలంలోని కన్కల్ గ్రామంలో శుక్రవారం స్త్రీ నిధి రుణాల రికవరి కోసం జోనల్ మేనేజర్ అధికారులతో కలిసి బకాయిలు ఉన్న మహిళ సభ్యుల వద్దకు వెళ్లారు. రుణాలు రెగ్యూలర్‌గా చెల్లించుకుంటేనే మిగతా సభ్యులకు రుణాలు అందుతాయన్నారు. ప్రభుత్వం తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నందున మహిళలు స్త్రీ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ కామారెడ్డి ఏరియా మేనేజర్ మోహిజ్, ఏపీఎం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి యువకుడి మృతి


**లింగంపేట :** మండలంలోని లింగంపల్లి చెరువులో పశువులకు నీరు తాగించేందుకు చెరువుకు తీసుకువెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి తిపురబోయిన ఆనంద్(22) మృతి చెందినట్లు ఎస్సై సంపత్‌కుమార్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. మృతుని కుటుంబాన్ని సర్పంచ్ సురేందర్‌గౌడ్ పరామర్శించారు. మృతుడికి తల్లి లక్ష్మీ ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

### చికిత్స పొందుతూ వివాహిత..

**సదాశివనగర్ రూరల్:** మండలంలోని భూంపెల్లికి చెందిన రెజిందర్ ప్రియాంక 23 పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామునా మృతి చెందినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ప్రియాంక రెండున్నర సంవత్సరాల క్రితం చదువు కోసం హైదరాబాద్ వెళ్లి రాజు అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. 6 నెలలు కాపురం చేసిన రాజు వదిలివేయడంతో తల్లిదండ్రులు లేక భర్త అదరించక మనస్తాపం చెంది 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు పురుగుల మందు తాగగా ఇరుగుపోరుగు వారు హుటాహుటిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స అందించాలని తెలపడంతో రుద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మృతి చెందిందన్నారు. అక్క, భావ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. మృతురాలికి 18 నెలల కొడుకు ఉన్నట్లు తెలిపారు.


ఆనంద్ మృతదేహం

## ••• ప్రాజెక్టుల సమాచారం •••



| | గరిష్ఠ మట్టం (అడుగుల్లో) | ప్రస్తుత మట్టం (అడుగుల్లో) | గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో) | ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో) | నీటి చేరిక (క్యూసెక్కుల్లో) | విడుదల (క్యూసెక్కుల్లో) |
|---|---|---|---|---|---|---|
| శ్రీరాంసాగర్ | 1,091.90 | 1,055.00 | 90.31 | 9.287 | 0 | 50 |
| నిజాంసాగర్ | 1,405.00 | 1,380.10 | 17.5 | 1.310 | 0 | 0 |

## బంగారం ధరలు



| | | | |
|---|---|---|---|
| బిస్కెట్ బంగారం | 10 గ్రాములకు | రూ. | 29,700 |
| ఆర్నమెంట్ బంగారం | 10 గ్రాములకు | రూ. | 29,300 |
| వెండి | 10 గ్రాములకు | రూ. | 410 |

## సినిమా గైడ్ కామారెడ్డి



| | |
|---|---|
| ప్రియా70 ఎంఎం | .. నిన్నుకోరి |
| ప్రియా 35 ఎంఎం | .. ఫిదా |
| శాంతి | .. బాహుబలి 2 |
| దర్శన్ | .. గౌతమ్‌నంద |

ఆంధ్రజ్యోతి
కామారెడ్డి
4
కామారెడ్డి । శనివారం 12 ఆగస్టు 2017
కామారెడ్డి । మాచారెడ్డి । దోమకొండ । భిక్కనూరు । సదాశివనగర్ । తాడ్వాయి । రాజంపేట । రామారెడ్డి । బీబీపేట

## విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ వినతి

**భిక్కనూరు:** తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ సుధాకర్‌రెడ్డికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మజ్లీస్ పార్టీకి భయపడి తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని ఆరోపించారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని టీఆర్‌ఎస్ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలే తగినబుద్ధి చెబుతారని అన్నారు. విమోచన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తునికి వేణు,నాయకులు జిల్లెల రవీందర్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్వ్యూ

## భిక్కనూరులో 419 మందికి గొర్రెల పంపిణీ చేశాం



దేవేందర్‌రెడ్డి, పశువైద్యాధికారి
భిక్కనూరు

**ఆంధ్రజ్యోతి:** మండలంలో ఎన్ని గొర్రెలు, మేకలున్నాయి?

**పశువైద్యాధికారి :** మండలంలో 75 వేల గొర్రెలు, మేకలు పాతవి సబ్సిడీ గెర్రెలు కలిపి 83వేలున్నాయి.

**ఆంధ్రజ్యోతి:** రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

**పశువైద్యాధికారి:** మండలంలో రైతులకు 75శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.

**ఆంధ్రజ్యోతి:** ప్రస్తుతం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?

**పశువైద్యాధికారి:** ప్రస్తుతం గ్రామాల్లో గొర్రె,మేకల కాపరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నం.

**ఆంధ్రజ్యోతి:** మండలంలో ఎంత మంది లబ్ధిదారులకు సబ్సిడీ గొర్రెలను అందజేశారు?

**పశువైద్యాధికారి:**ఇప్పటివరకు మండలంలో 419మందికి సబ్సిడీ గొర్రెలను అందజేశాం.

**ఆంధ్రజ్యోతి:** గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తున్నారా?

**పశువైద్యాధికారి:** గ్రామాల్లో అధికారు ల ఆదేశాల మేరకు పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మండలంలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

**పశువైద్యాధికారి:** మండలంలోని పెద్దమల్లారెడ్డిలో రెండు, జంగంపల్లిలో ఒకటి, మండలకేంద్రం భిక్కనూరులో ఒక పోస్టు ఖాళీగా ఉంది.

- భిక్కనూరు

# అసంపూర్తిగా వదిలేసిన సర్వీస్ రోడ్డు

- ఇబ్బందులెదుర్కొంటున్న భక్తులు
- పట్టించుకోని అధికారులు

**భిక్కనూరు:**మండలకేంద్రంలోని సిద్ధరామేశ్వరాలయానికి వెళ్లేదారిలో 44జాతీయరహదారిపై బైపాస్‌రోడ్డుకు ఆనుకొని సర్వీస్‌రోడ్డుపై ఇప్పటికి బీటీరోడ్డు నిర్మించకుండా జీఎంఆర్ అధికారులు ఆలస్యం చేస్తుండటంతో ఇక్కడ సర్వీస్‌రోడ్డుపై బీటీరోడ్డు నిర్మించాలని వారు మర్చిపోయారంటు భక్తులు, గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. 44వ జాతీయరహదారి నాలుగులైన్ల రోడ్డు పనులు పూర్తయినటప్పటికి ఇంకా సర్వీస్‌రోడ్డు అసంపూర్తిగా ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చె భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికి పలుమార్లు జీఎంఆర్ అధికారుల దృష్టికి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు తీసుకెళ్లిన ఫలితం లేదు. సర్వీస్‌రోడ్డుపై బీటీ వెయ్యకపోవడంతో సర్వీస్‌రోడ్డు అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మారుతుంది. రోడ్డుపైనే మద్యం సేవించడం, పేకాట ఆడటమే కాకుండా మద్యం బాటిళ్లను రోడ్డుపై పగలగొడుతున్నారు. దీంతో సర్వీస్‌రోడ్డుపై నుంచి రావాలంటే భక్తులు భయపడుతున్నారు. దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయానికి జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాలు, రాష్టాల నుంచి నిత్యం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అదేరోడ్డులో అయ్యప్ప,రేణుకా ఎల్లమ్మ, వనదుర్గ పెద్దమ్మ ఆలయాలు ఉన్నాయి. సర్వీస్‌రోడ్డును బాగుచేసి బీటీవేస్తే భక్తులకు అన్నివిధాల సౌకర్యవంతంగా ఉంటుంది. జీఎంఆర్ అధికారులు వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డును పూర్తిచేయాలని కోరుతున్నారు.



సర్వీస్‌రోడ్డును అసంపూర్తిగా వదిలేసిన దృశ్యం

## రిలే దీక్షలకు టీడీపీ జిల్లా అధ్యక్షుడి సంఘీభావం


దీక్షలకు మద్దతు తెలుపుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి

**దోమకొండ:** దోమకొండలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం జరుగుతున్న రిలే నిరహర దీక్షలకు శుక్రవారం జిల్లా టీడీపీ అధ్యక్షులు సుభాష్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత తాలుకా అయిన దోమకొండలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల చాలా మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని, కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు. డిగ్రీ కళాశాల కోసం టీడీపీ ప్రయత్నం చేస్తామని, అవసరమైతే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, రెవంత్‌రెడ్డిలను దీక్షలకు వద్దకు తీసుకువస్తామన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. అఖిల పక్ష నాయకుల డిగ్రీ కళాశాల సాధన ధ్యేయంగా విద్యార్థుల భవిష్యత్తుకై, విద్యార్థులు ఇంటర్ చదివి దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక చదువు మానేసే అనేక మంది విద్యార్థుల కోసం దోమకొండలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాల ఏర్పాటు అయ్యే వరకు ఈ రిలే దీక్షలు కోనసాగించాలని,అందుకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఐరేని నర్సయ్య, రామస్వామి గౌడ్, మోహన్‌రెడ్డి, బుర్రి రవికుమార్, చింతల రాజేష్, సిద్దరాములు, రవిందర్ రెడ్డి, సైయిద్, సందెల రాజు, కాశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘ నాయకులే రెచ్చగొట్టారు: టీఆర్‌ఎస్

**కామారెడ్డి:** టీ జేఏసీ ఛైర్మన్ కోదండరాం చేపట్టిన అమరవీరుల స్ఫూర్తి యాత్రకు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు ప్లేకార్డులతో నిరసన తెలిపెందుకు వస్తే విద్యార్థి నాయకులు రెచ్చకొట్టి టీఆర్‌ఎస్ నాయకుల పై దాడికి పాల్పడ్డారని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్‌రావు తెలిపారు. శుక్రవారం కామారెడ్డి ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కై కోదండరాం ప్రాజెక్టులను అడ్డుకుంటూ కేసులు వేస్తున్నందుకు నిరసన తెలిపేందుకు రైతులు ఫ్ల కార్డులు పట్టుకొని నిరసన తెలిపేందుకు మున్సిపల్ కార్యాలయానికి వస్తే విద్యార్థి సంఘాల నాయకులు టీఆర్ ఎస్ నాయకులపై, ముఖ్యమంత్రి పై, ఎమ్మెల్యే పై నీచంగా దూషించడంతో అలా దూషించవద్దని నిరసన తెలిపేందుకు వచ్చామని చెపుతున్న సందర్భంలో సీపీఐ నాయకులు నర్సింహారెడ్డి విద్యార్థి సంఘాల నాయకులు దూషిస్తూ తమపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో టీఆర్‌ఎస్ నాయకులు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, మహ్మద్ సలీం అనే ఇద్దరు కార్యకర్తలు గాయపడ్డారని తెలిపారు.

### గాయపడిన వారిని పరామర్శించిన టీఆర్‌ఎస్ నాయకులు..

విద్యార్థి సంఘాల నాయకుల దాడిలో గాయపడిన టీఆర్‌ఎస్ కార్యకర్తలు చంద్రశేఖర్‌రెడ్డి, సలీంలు జయ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో శుక్రవారం సాయంత్రం టీఆర్ ఎస్ నాయకులు నిట్టు వేణుగోపాల్‌రావు, మామిండ్ల రమేష్, గైని శ్రీనివాస్‌గౌడ్, పిప్పిరి ఆంజనేయులు పరామర్శించారు.

## అడవి పందుల దాడిలో మొక్కజొన్న ధ్వంసం

**తాడ్వాయి:** మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో కందిడి రాజిరెడ్డికి చెందిన మొక్కజొన్న పంటపై అడవి పందులు గురువారం రాత్రి దాడి చేసి ధ్వంసం చేశాయి. ఈ దాడిలో ఎకర మొక్కజొన్న పంట పూర్తిగా ధ్వంసమైనట్లు గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి బాధిత రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

## ‘అమరవీరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు’

**కామారెడ్డి:** ప్రజల సమస్యలను అవగతం చేసుకొని ప్రభుత్వానికి తెలియజేయాలనే సంకల్పంతో ప్రభుత్వ అనుమతితోనే టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో చేపట్టిన అమరవీరుల స్ఫూర్తి యాత్రను కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు, కామారెడ్డిల్లో టీఆర్ ఎస్ నాయకులు అడ్డుకోవడం సిగ్గు చేటు అని టీజేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ ధర్మార్జున్‌గౌడ్ అన్నారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సీపీఐ నాయకులు వీఎల్ నర్సింహారెడ్డితో కలిసి రాష్ట్ర జేఏసీ నాయకులు మాట్లాడారు.ప్రభుత్వానికి మన ఉద్యోగాలు, రైతు ల ఆత్మహత్యలు జరుగుతున్న సమగ్రంగా తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించాలని భావించి అమరవీరుల స్ఫూర్తి యాత్రను చేపట్టేందుకు ప్రభుత్వ అనుమతి తీసుకొని రాష్ట్రంలోని మహబుబ్ నగర్, సిద్దిపేట, సిరిసిల్లా, కరీంనగర్ జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించిన కామారెడ్డి జిల్లాలో టీఆర్‌ఎస్ నాయకులు, పోలీసులు అడ్డుకోవడం ప్రభుత్వానికి తగదన్నారు. సమావేశంలో టీజేఏసీ రాష్ట్ర నాయకులు అంబాటి శ్రీనివాస్, కన్నెగంటి రవి పాల్గొన్నారు.

### గాయపడ్డవారిని పరామర్శించిన జేఏసీ నాయకులు..

**కామారెడ్డిటౌన్:** మున్సిపల్ కార్యాలయం ముందు జరిగిన అమరవీరుల స్ఫూర్తి యాత్రలో ఘర్షణ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన విద్యార్థి సంఘాల నాయకులు కామారెడ్డి జేఏసీ నాయకులు శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌నాయక్‌తో పాటు పలువురి విద్యార్థి సంఘాల నాయకులకు తీవ్ర గాయాలైయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పోందుతున్న నాయకులు జేఏసీ చైర్మన్ జగన్నాథం, కొ-కన్వీనర్ సిద్దిరాంలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కైలాస్‌శ్రీనివాస్‌తో పాటు పలువురు పరామర్శించారు.విద్యార్థులని చూడకుండా ఇంత దారుణంగా దాడులు చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నర్సింహరెడ్డి తదితరులున్నారు.




## విద్యార్థుల అభివృద్ధికి నిరంతర కృషి

**సదాశివనగర్ రూరల్:** మండలంలోని ధర్మారావుపేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని రెన్యూపవర్ సోలార్ ప్రతినిధి బీర్కుర్ సింగ్ అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులకు తాగునీరందించేందుకు వాటర్ ప్యూరీఫయర్ మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకోని పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు సోలార్ పవర్ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకర్‌రావు, సంస్థ ప్రతినిధులు ప్రతాప్‌సింగ్, అంజన్‌సేన్ గుప్తా పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి తప్పకుండా నిర్మించుకోవాలి

**రాజంపేట:** మండల కేంద్రంలో మరుగుదొడ్ల వాడకం అవగాహణ ర్యాలీని శుక్రవారం సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోని వాడకంలోకి తేవాలని సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులతో కలిసి మరుగుదొడ్ల వాడకంపై అవగాహన ర్యాలీని చేపట్టారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

**కామారెడ్డిటౌన్:** కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు జేఏసీ, టీఆర్‌ఎస్ వర్గాల ఘర్షణ సంఘటనలో నాయకులతో పాటు అంబేద్కర్ విగ్రహంపై కొడిగుడ్లు, టమాటలు తేగలడంతో దళిత సంఘాల నాయకులు, కొందరు టీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీర్‌ఎస్, దళిత సంఘాల నాయకులు సంగి మోహన్, ఆంజాద్, గైనిశ్రీనివాస్‌గౌడ్, పిట్లవేణు, ఎల్లన్న, సంగిరాజలింగం, నిరంజన్, సంగి శ్రీను, ఎర్రశివరాజు, శ్రీనివాస్, సంగిశ్యామ్, అశోక్, తదితరులున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల స్వచ్ఛ భారత్

**ఎల్లారెడ్డి టౌన్ :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాలకు చెందిన విద్యార్థులు కళాశాల ఆవరణతో పాటు ప్రాంగణం, మైదానంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు ముళ్ల కంచెలను, ట్రీగార్డులను సంరక్షణగా ఏర్పాటు చేశారు. మొక్కలకు నీటిని నింపేలా చుట్టూ గుంతలు ఏర్పాటు చేశారు. అక్కడే ఉన్న పిచ్చి మొక్కలను తొలంగించారు. చెత్తా చెదారాన్ని తొలగించారు. కళాశాలలో నిర్వహించిన స్వచ్ఛ భారత్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలకు ప్రహారీ లేక పరేషాన్

● రాత్రి సమయంలో మందుబాబులకు అడ్డాగా మైదానం ● హరితహారం మొక్కలు మేసేస్తున్న పశువులు ● పట్టించుకోని అధికారులు

**ఎల్లారెడ్డి టౌన్ :** డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయి.సుమారు 50 సంవత్సరాల చరిత్ర ఉన్న కళాశాలకు భవనం నిర్మించినప్పటి నుంచి ఇప్పటివరకు కళాశాలకు ప్రహరీ నిర్మించలేదు. దీంతో కళాశాలలో ప్రహరీ లేకపోవడంతో గేదెలు, మేకలు, పందులు, కుక్కలు యచ్ఛేధగా సంచరిస్తున్నాయి. దీంతో కళాశాల ప్రాంగణమంతా అధ్వానంగా మారుతోంది. ఇక కళాశాలలో రాత్రివేళ మందుబాబులు ఏకంగా కళాశాల ఆవరణ, మైదానంలో సిట్టింగ్‌లు పెట్టుకొని మద్యం, సిగరేట్లు తాగడానికి అడ్డగా మార్చుకుంటున్నారు.దీంతో కళాశాలలో చదువుకొనే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు హరితహారంలో భాగంగా గతంలో నాటిన మొక్కలు సైతం ప్రహరీ లేకపోవడంతో మేకలు వచ్చి మొత్తం మొక్కలను మేయడం,గేదెలు తొక్కేయడంతో నాటిన మొక్కల ఆనవాళ్లు కూడా లేకుండా పోయాయి. ఇంత ఇబ్బందిగా మారిన కళాశాలకు ప్రహరీ ఏర్పాటు కోసం సంబంధిత అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు.ఇదే విద్యాసంవత్సరం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ సత్యనారాయణ సైతం కళాశాలను పరిశీలించి కళాశాల భూములను సైతం సర్వే చేయించమని ఆదేశాలు జారీ చేశారు. కళాశాల ప్రహరీ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. సంబంధిత ఇంటర్మీడియట్ శాఖ అధికారులు సైతం ప్రహరీకి నిధులు మంజూరు చేయిస్తామని హామీనిచ్చినా ఆ హామీలు నెరవేరకపోవడంతో కళాశాలలో ఇబ్బంది నెలకొంది.అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాలని కోరుకుంటున్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రహరీ లేని దృశ్యం

## ఇంటర్వ్యూ

### ఎల్లారెడ్డిలోని ఆరు గ్రామాల్లో వంద శాతం పన్ను వసూలు


సతీష్ రెడ్డి, ఎంపీడీవో ఎల్లారెడ్డి

**ఆంధ్రజ్యోతి :** మండలంలో ఇప్పటి వరకు ఎన్ని గ్రామపంచాయతీల్లో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేశారు ?

**ఎంపీడీవో :** ఈ ఆర్థిక సంవత్సరంలో రుద్రారం, మత్తమాల, లక్ష్మాపూర్, మీసాన్‌పల్లి, తిమ్మారెడ్డి, సోమార్‌పేట గ్రామాల్లో 100 శాతం పన్నుల వసూలు చేశాం.

**ఆంధ్రజ్యోతి :** మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల ఎన్ని నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యం నిర్దేశించారు ?

**ఎంపీడీవో :** మండలంలో 2800 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని నిర్ధేశించగా, ప్రస్తుతం 1000 నిర్మాణాలను పూర్తి చేశాం. మిగతా 1300 నిర్మాణాలు నిర్మాణపు పనుల దశలో ఉన్నాయి.

**ఆంధ్రజ్యోతి :** మూడో విడత హరితహారంలో ఎన్ని మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించుకున్నారు? మండలంలో ప్రస్తుతం ఎన్ని మొక్కలు నాటారు ?

**ఎంపీడీవో :** మూడో విడత హరితహారంలో భాగంగా మండలంలో 4లక్షల 92వేల మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించగా ప్రస్తుతం 2లక్షల 70వేల మొక్కలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాలు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాల్లో నాటాం.

**ఆంధ్రజ్యోతి :** మండలంలో పంచాయతీ కార్యదర్శులు ఎంత మంది ఉన్నారు? ఏమైనా ఖాళీలు ఉన్నాయా ?

**ఎంపీడీవో :** మండలంలో 18 గ్రామపంచాయతీల్లోని క్లస్టర్లలో మొత్తం 12 మంది పంచాయతీ కార్యదర్శులకు గాను 10 మంది ఉన్నారు. ఇంకా 02 పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి.

**ఆంధ్రజ్యోతి :** మండలంలోని నిరుద్యోగ యువకులకు ఏయే రుణాలు మంజూరయ్యాయి? ఎన్ని యూనిట్లు మంజూరు అయ్యాయి ?

**ఎంపీడీవో :** మండలంలోని నిరుద్యోగ యువకులకోసం ఇటీవలే కార్పొరేషన్‌ల నుంచి రుణాలు మంజూరు అయ్యాయి. ఎస్సీలకు 35, మైనార్టీలకు 12 యూనిట్లు మంజూరయ్యాయి.వీటికి ఆన్‌లైన్‌లో, కార్యాలయంలో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది.

- ఎల్లారెడ్డి టౌన్

## కోదండరాం అరెస్టుకు నిరసనగా జేఏసీ నేతల రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న జేఏసీ నేతలు

**ఎల్లారెడ్డి టౌన్ :** రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరామ్ నిర్వహిస్తున్న అమరవీరుల స్ఫూర్తి యాత్రను జిల్లాలోని భిక్కనూర్ వద్ద అడ్డుకొని, కోడిగుడ్లు, టమాటలు విసరడాన్ని నిరసిస్తూ ఎల్లారెడ్డిలో శుక్రవారం స్థానిక రాజకీయపక్షాలు, జేఏసీ నేతలు తహసిల్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై అరగంట సేపు రాస్తారోకోను నిర్వహించారు. దీంతో రహదారికి ఇరువైపుల భారీగా వాహనాలు నిలిచిపోయాయి. నేతలు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. విద్యార్థులు, యువకుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి చెందిన నేతలు తమ అధికారాన్ని చలాయిస్తూ అమరవీరల స్ఫూర్తియాత్రను అడ్డుకోవడమేమిటని ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీధర్ రెడ్డి, తన సిబ్బందితో కలిసి నేతలని పక్కకు తొలంగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. రాస్తారోకో కార్యక్రమంలో జేఏసీ నేతలు చెన్న లక్ష్మణ్, జనార్ధన్ రెడ్డి, కుడుముల సత్యం, ఇమ్రాన్, ముజీబ్, సాయికృష్ణ, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను అడ్డుకున్న అఖిల పక్ష నాయకులు

**దోమకొండ:** దోమకొండలో డిగ్రీ కళాశాల ఎర్పాటు చేయాలని శుక్రవారం కలెక్టర్ సత్యనారాయణను అఖిల పక్ష నాయకులు అడ్డుకున్నారు. దోమకొండ మండలంలోని పలు గ్రామల్లో జరిగిన సమావేశంలో పాల్గొని వెళ్తున్న కలెక్టర్‌ని మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద అఖిల పక్ష నాయకులు అడ్డుకున్నారు. దోమకొండ డిగ్రీ కళాశాల ఎర్పాటు అయేలా చూడాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తు దోమకొండ డిగ్రీ కళాశాల ఏర్పాటుకుపై అధికారులతో మాట్లాడుతానని తెలిపారని అఖిల పక్ష నాయకులు తెలిపారు.


కలెక్టర్‌తో మాట్లాడుతున్న అఖిల పక్షం నాయకులు

## 'పత్తిపంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి'

**గాంధారి:** పత్తిపంటలో గులాబీ రంగు పురుగు ఉన్నందున దానిని యాజమాన్య పద్ధతిలో పూత, గూడ దశలో అరికట్టాలి. దీనికి గాలిలో తేమ ఉన్నప్పుడు గులాబి రంగు పురుగు అశించడం జరుగుతుందని మండల వ్యవసాయాదికారి యాదగిరి అన్నారు. శుక్రవారం ఆయన రైతులతో కలిసి పంట నివారణకు చేయాల్సిన సూచనలు ఇచ్చారు. పురుగు పత్తి పూతలో నలుపు రంగుగా మార్చి గుడ్డి పత్తిగా చేస్తుందన్నారు. రైతులు ఈ పురుగును అరికట్టాలంటే వేప నూనె ఎకరాకు 500ల మి.లీలు కలిపి పిచుకారీ చేయాలన్నారు. మరియు పచ్చిలోను తేమ, బంక తామర పురుగు, పిండి నల్లి వీటి నివారణకు పయోమెట్రిగ్రిన్ ఎకరాకు 100 గ్రాములచొప్పున వేప నూనే కలిపి పిచుకారీ చేస్తే పత్తిపంటను లాభాల బాటలో తీసుకురావచ్చన్నారు.రైతులు తప్పనిసరిగా ఈ పద్ధతులు పాటించాలని వ్యవసాయాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తానాజిరావు, రైతులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణకు అడ్డుపడుతున్న కోదండరాం

**ఎల్లారెడ్డి టౌన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు బంగారు తెలంగాణ నిర్మాణం కోసం కృషిచేస్తుంటే జేఏసీ కన్వీనర్ కోదండరామ్ మాత్రం అడ్డుపడుతున్నాడని స్థానిక టీఆర్‌ఎస్ నేతలు మండిపడ్డారు. శుక్రవారం టీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేఖరులతో వారు మాట్లాడారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ తన ప్రాణాలను సైతం అడ్డుపెట్టి మరి రాష్ట్రాన్ని సాదించుకున్నపుడు పత్తాలేని కోదండరామ్‌ను ఉద్యమ సమయంలో జేఏసీ కన్వీనర్‌గా నియమిస్తేనే తెలంగాణ ప్రజలకు పరిచయమయ్యాడని అన్నారు. ప్రతీపక్షాల పంచకు చేరిన కోదండరామ్ వారి అడుగులకు మడుగులొత్తుకుంటూ బంగారు తెలంగాణ నిర్మాణం కోసం చేపడుతున్న అభివృద్ధి పథకాలను అడ్డుకోవడానికి యాత్రల పేరుతో మోకాలడ్డుకుంటున్నాడని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ నక్క గంగాధర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మారెడ్డి వెంకట్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పప్పు వెంకటేశం, నేతలు రాజు, నర్సింలు, బాలరాజ్ గౌడ్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బీడీ కార్మికులకు జీవన భృతి అందజేయాలి

● బీడీ కార్మికుల రాస్తారోకో, తహసీల్దార్‌కు వినతి

**రాజంపేట:** మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శివంది సత్యం ఆధ్వర్యంలో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. అర్హులైన బీడీ కార్మికులందరికి జీవన భృతి అందజేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండల కేంద్రంలోని బస్టాండు అవరణ నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జగీదశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 50 సంవత్సరాలు పైబడిన బీడీ కార్మికులందరికి జీవన భృతి అందజేయాలని అలాగే బీడీ ప్యాకింగ్ కార్మికులందరికి జీవన భృతి అందజేయాలని అలాగే నాన్ పీఎఫ్ కార్మికులకు పింఛన్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి అర్హులైన బీడీ కార్మికులందరికి జీవన భృతి వెంటనే మంజూరు చేయాలని లేని యెడల జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున అందోళనలు చేపడుతామని శివంది సత్యం అన్నారు.కార్యక్రమంలో హసన్, సంజీవ్, భాగ్య, శ్యామల, రజిత, లావాణ్య, బాలమణి, సుమలత, గంగవ్వ పాల్గొన్నారు.

## కోదండరాంకు వ్యతిరేకంగా టీఆర్‌ఎస్ నాయకుల నిరసన

**లింగంపేట :** మండల కేంద్రంలో శుక్రవారం కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తియాత్రను టీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకుంటూ కోదండరాం గోబ్యాక్ అంటూ ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఏదుల్, మోహీద్, లక్ష్మారెడ్డి, కిషన్‌లతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం

**ఎల్లారెడ్డి టౌన్:** పట్టణంలో ఎంఎస్‌ఎఫ్(మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం నేతలు కళాశాలలకు తిరుగుతూ మూసివేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో నేతలు భూమేష్, రాజు, నర్సింలు,సంతోష్,నాగరాజ్ పాల్గొన్నారు.

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



# ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్క్'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.



## రక్షించుకుందాం !

WORLD elephant DAY August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.

## ఎన్నెన్నో ఏనుగులు

**ఆసియా ఏనుగులు:**

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

**ఆఫ్రికా ఏనుగులు :**

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

## టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.


## నవ్వుల్ నవ్వుల్

**తండ్రి :** ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
**గౌరి :** ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
**తండ్రి :** !!!!!!!!!!!!

**సుత్తివేలు :** అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
**మిస్టర్ మేధావి :** మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
**సుత్తివేలు :** !!!!!!!!!!!!!!



**చుక్కలు కలపండి**



## సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

## చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

## ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



**దారి కనుక్కోండి**



**పదాలు గుర్తించండి**

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| R | B | Z | B | V | S | W | W | H | K | F | C | T | Q | C |
| R | S | G | U | O | C | A | W | F | M | O | E | S | F | L |
| Y | H | M | T | N | K | T | V | X | R | O | B | I | N | K |
| W | O | Y | T | O | Q | G | R | E | E | N | Y | Q | W | Z |
| O | W | Z | E | C | T | T | O | X | T | L | A | Z | P | A |
| T | E | Y | R | L | I | K | R | O | E | V | H | M | W | Y |
| G | R | Z | F | E | P | D | J | Z | A | T | V | O | Y | K |
| A | S | D | L | A | Q | A | Y | S | P | P | B | A | G | T |
| R | I | M | Y | N | G | N | W | E | Y | N | L | J | V | B |
| D | K | W | K | I | S | D | T | S | I | Q | Y | D | L | L |
| E | P | A | Z | N | M | E | M | A | Y | F | A | I | W | O |
| N | G | N | V | G | V | L | R | S | B | I | E | S | H | S |
| U | L | I | O | Y | K | I | K | J | B | I | Y | T | Y | S |
| Z | Y | N | R | F | L | O | W | E | R | S | C | K | E | O |
| Y | Q | K | P | I | C | N | I | C | W | O | B | N | U | M |

## జంతర్‌మంతర్

1. కచిలు ▶ ..................
2. రుపుమ ▶ ..................
3. పిపులు ▶ ..................

## జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ..................
2. RHUS ▶ ..................
3. SLEA ▶ ..................

## జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

# పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

● గ్రామాల్లో తిరుగుతూ అధికారుల సర్వే ● జిల్లాలో ఇప్పటి వరకు 55,800 రికార్డుల పూర్తి

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

రెవెన్యూ విభాగంలో ప్రక్షాళన మొదలైంది. రికార్డుల్లో ఎక్కడా అవకతవకలు చోటు చేసుకోకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. భూముల లెక్కలు ఇక పక్కాగా తేలిపోనున్నాయి. ఇందులో భాగంగానే రెవెన్యూ అధికారులు జిల్లావ్యాప్తంగా గ్రామగ్రామాన.. ప్రతీ ఇల్లు తిరుగుతూ సర్వే చేస్తున్నారు. భూముల వివరాలను సేకరిస్తున్నారు. పహానీ, పట్టా, వన్‌బీ వంటి అన్ని వివరాలను పొందుపరుస్తున్నారు. రైతులతో సంతకాలు తీసుకుంటున్నారు. వాస్తవ లెక్కలను కంప్యూటరైజ్ చేస్తున్నారు. కోర్టు కేసులు, ప్రభుత్వభూములు మినహా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటికి వచ్చి సెటిల్ చేస్తున్నారు. గతంలో చనిపోయిన వారిని వారి వారసుల పేరున చేస్తున్నారు. విరాసతోపాటు అన్ని వివరాలను పక్కాగా సేకరిస్తున్నారు. జిల్లాలో మొదటి విడతగా 220 గ్రామాలలో ఈ వివరాలను సేకరిస్తున్నారు. అన్ని మండల పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ భూముల వివరాలను సేకరిస్తున్నారు. రెవెన్యూ రికార్డుల వెరిఫికేషన్ పేరున చేపట్టిన ఈ పైలెట్ ప్రాజెక్టును అక్టోబర్‌లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ఆర్‌ఐలు, వీఆర్‌వోలు కలిసి ఈ సర్వే చేస్తున్నారు. సర్వేలో భాగంగా రెవెన్యూ అధికారులే ప్రతి ఇంటికి వస్తున్నారు. వారి భూముల వివరాలను పరిశీలిస్తున్నారు. రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్, పహానీ, వన్‌బీ వివరాలను పోల్చి చూస్తున్నారు. ఒకవేళ నాలిగింటిలో వివరాలు తప్పు ఉంటే రైతు వద్దనే అసలు వివరాలు తెలుసుకుంటున్నారు. ఆ వివరాలను సరిచూస్తున్నారు. వారి పేరున సరిచేస్తున్నారు. రైతు పేరున వెబ్‌ల్యాండ్‌లో అసలు భూముల వివరాలు నమోదు చేస్తున్నారు. ఒకవేళ భూముల వివరాలతో తేడా ఉంటే సరిచేస్తున్నారు. కుటుంబ పెద్ద చనిపోయి వారి వారసులు ఉంటే వారికి విరాసత చేస్తున్నారు. వారి పేరున డాక్యుమెంట్ చేస్తున్నారు. భూముల వివరాలను పొందుపరుస్తున్నారు. చనిపోయిన రైతుల భూముల ఖాతాలను తీసివేస్తున్నారు. పట్టాదారు పాస్‌బుక్, టైటిల్‌డీడ్, పహానీ ఉండి వన్‌బీలో నమోదు చేయకుంటే వెంటనే చేస్తున్నారు. ఈ భూముల వివరాలను ఎప్పటికప్పుడు సరిచేస్తున్నారు. కొంతమంది రైతులు తమ భూములు కొంతమంది అమ్ముకున్నా.. అవి పేరుమీదనే ఉన్నాయి. వాటిని కూడా ఈ సర్వే లో సరిచేస్తున్నారు. వీటితో పాటు ప్రభుత్వ భూములు పేదలకు ఇచ్చినవి వారి పేరుమీద ఉంటే నమోదు చేస్తున్నారు. లేనిచోట వాటిని నిలిపివేస్తున్నారు. వీటితో పాటు కోర్టు కేసులు ఉన్న భూములను మాత్రం వదిలివేస్తున్నారు. జిల్లాలోని భూములు రైతుల పేరున సక్రమంగా ఉండేందుకు ఈ సర్వే చేస్తున్నారు. కొంతమంది పేరున భూములు లేకున్నా టైటిల్‌డీడ్‌లు, పట్టాలు ఉన్నాయి. వాటిని తీసివేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వారి ంటి వద్దకే వెళ్లి ఈ ప్రక్రియ చేపట్టారు. జిల్లాలో ఇప్పటి వరకు 85 గ్రామాలలో 55,800 రికార్డులను పూర్తి చేశారు. మిగతా గ్రామాలలో అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి రైతులకు ఎకరాకు నాలుగువేల చొప్పున ఇవ్వనుంది. ఖరీఫ్, రబీలో కలిపి మొత్తం ఎకరాకు 8వేల రూపాయలు పెట్టుబడిగా ఇవ్వనున్నారు. ఈ డబ్బులు అసలైన రైతులకే వెళ్లే విధంగా చూసేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ సర్వే చేస్తున్నారు. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా రైతులకు పెట్టుబడికి ఉపయోగపడేందుకు అన్ని జిల్లాలోను ఈ సర్వే చేస్తున్నారు. మిగతా జిల్లాల కంటే ఈ జిల్లాలలో మాత్రం ఈ సర్వే వేగంగా జరుగుతుంది. ఈ సర్వేవల్ల రైతులు కూడా తమ భూసమస్యలను ఇంటి వద్దనే పరిష్కరించుకుంటున్నారు. జిల్లాలో రెవెన్యూ రికార్డులన్నీ పక్కాగా ఉండేందుకే ఈ సర్వే చేస్తున్నామని సంయుక్త కలెక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో వంద శాతం ఈ సర్వే చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతుల వివరాలన్నీ పక్కాగా వెబ్‌ల్యాండ్‌లో పెడుతున్నామని తెలిపారు. రైతులు రికార్డులు సరిచేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని రెవెన్యూ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలి

● అధికారులను ఆదేశించిన కలెక్టర్ యోగితారాణా

**నిజామాబాద్ అర్బన్:** జిల్లాలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖల ద్వారా రైతుల ప్రయోజనాల కోసం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసే ప్రగతిని సాధించాలని కలెక్టర్ యోగితారాణా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో పండ్ల తోటల విస్తీర్ణ పథకం ద్వారా 41.26 హెక్టార్లు కేటాయించినందున ఆసక్తిగల రైతులను గుర్తించి ప్రభుత్వం ద్వారా అందించే సహాయాన్ని సత్వరమే అందించాలన్నారు. 16.30 హెక్టార్లలో మామిడి, 13 హెక్టార్లలో జామ, 11.98 హెక్టార్లలో దానిమ్మ సాగు లక్ష్యం నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నీటివనరుల ఏర్పాట్లు, 50 శాతం సబ్సిడీ ఈ పథకం ద్వారా రైతులకు అందిస్తామన్నారు. 20/20, 21/21 సైజులలో కుంటలు నిర్మించి సబ్సిడీ పొందవచ్చన్నారు. రక్షిత సేద్యం పథకం కింద 1.60 హెక్టార్లు లక్ష్యం నిర్దేశించామని తక్కువ స్థలంలో ఎక్కువ లాభాలు పొందేందుకు పాలిహౌజ్, షెడ్‌నెట్‌ల సాగు బాగుంటుందన్నారు. కోత అనంతరం నష్టాన్ని అరికట్టేందుకు, నాణ్యతను పెంపొందించుటకు యాజమాన్య పథకం ద్వారా 35 శాతం నుంచి 50 శాతం సబ్సిడీ పొందవచ్చన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. శీతల గిడ్డంగుల నిర్మాణం కోసం మెట్రిక్‌టన్ను ఒక్కోక్కటికి మించకుండా సబ్సిడీ పొందవచ్చునన్నారు. సబ్సిడీతో బెడ్‌రైజెర్స్, పసుపు బాయిలింగ్ యంత్రాలను పొందవచ్చని తెలిపారు. బిందు, తుంపర్ల సేద్యం కోసం ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ రాయితీ కల్పిస్తామన్నారు. మల్బరీ మొక్కలు నాటేందుకు ఎకరాకు 5500, 7వేల సబ్సిడీ పట్టుపురుగుల పెంపకం పరికరాలు 35వేలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల రైతులు జిల్లా ఉద్యానవన అధికారులు బోధన్ 8374449356, నిజామాబాద్ 8374449352, ఆర్మూర్ 8978717856, బాల్కొండ 9640871430 నెంబర్లను సంప్రదించాలని ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. సమావేశంలో జేసీ రవీందర్‌రెడ్డి, డీఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, జేడీఏ మాజిద్, నాబార్డు ఏజీఎం వాసుదేవరావు పాల్గొన్నారు.

### హరితహారం టార్గెట్‌ను పూర్తి చేయాలి

నిజామాబాద్ అర్బన్: జిల్లాలో మూడవ విడత హరితహారం కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను మూడు రోజుల్లో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ యోగితా రాణా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టేకుప్లాంటేషన్, ఈత మొక్కల ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, రోడ్‌సైడ్ ప్లాంటేషన్ త్వరగా పూర్తిచేయాలన్నారు. మూడు రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. నాటిన మొక్కల వివరాలను డీఎఫ్‌వో, పీడీడీఆర్‌డీఏ, జిల్లా పరిషత్ కార్యాలయాలకు క్రమం తప్పకుండా పంపించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్, జెడ్పీసీఈవో గోవింద్, డీపీఎం శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీజిల్స్ రూబెల్లాపై కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెకర్ యోగితారాణా

**నిజామాబాద్ అర్బన్:** లయన్స్‌క్లబ్ ఆదర్శ్ ఆధ్వర్యంలో మీజెల్స్ రూబెల్లాపై రూపొందించిన కరపత్రాలను శుక్రవారం కలెక్టర్ యోగితారాణా ఆవిష్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ముందుండడం శుభపరిణామమన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో వెంకట్, లయన్స్‌క్లబ్ ఆదర్శ్ కోఆర్డినేటర్ రవీందర్, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ వీరేశం, రాజేశ్వర్, అధ్యక్షులు రాజారెడ్డి, కార్యదర్శి చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ టు ఆదిలాబాద్..

# రైలు కూత పెట్టేనా ?



-జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయని రాష్ట్ర ప్రభుత్వం

**ఆర్మూర్ :** ఆదిలాబాద్, ఆర్మూర్ రైలుమార్గం ఏర్పాటుపై కదలిక కనిపించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో చేపట్టాలని ఆరునెలల క్రితం నిర్ణయించినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. తెలంగాణ ప్రభుత్వం జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయలేదని, ఆ కంపెనీ ఏర్పాటు చేస్తే ఆర్మూర్, ఆదిలాబాద్ రైలుమార్గం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని లోక్‌సభలో రైల్వేశాఖ సహాయ మంత్రి రాజన్‌గోహెన్ వెల్లడించారు. ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అడిగిన ప్రశ్నకు మంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు. నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు 136 కిలో మీటర్ల రైలు మార్గానికి రూ. 700 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశామని, ఈ మార్గంలో రేట్ ఆఫ్ రిటర్న్స్ 10.77 శాతం మైనస్‌లో ఉందని తేలిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తేనే ముందుకెళ్తామని కేంద్ర మంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ రైలు మార్గంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొదట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టాలని నిర్ణయించినప్పటికీ, నష్టాలు వస్తే రాష్ట్రాలే భరించాలనే నిబంధనపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఫిబ్రవరిలో రైల్వేశాఖ, రైల్వే బోర్డులకు లేఖ రాసింది. ఏడు రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకున్నందున మార్పులు సాధ్యం కాదని రైల్వేబోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అప్పటి నుంచి ఈ ప్రాజెక్టులో కదలికలేదు. దీంతో రైల్వేలైన్‌పై అనుమానాలు కమ్ముకున్నాయి.


● **భారీగా పెరిగిన అంచనా వ్యయం..**

ఆర్మూర్, ఆదిలాబాద్ రైలు మార్గం అంచనా వ్యయం భారీగా పెరిగింది. పదేళ్లలో నాలుగింతలు పెరిగింది. 2007-08 బడ్జెట్ లో సర్వే కోసం కేంద్రం నిధులు కేటాయించింది. ఈ మార్గానికి రూ. 699 కోట్లు అవసరమని సర్వేలో తేలింది. సవరించిన అంచనా ప్రకారం రూ. 2800 కోట్లు అవసరమవుతాయని కేంద్రం ప్రకటించింది. తెలంగాణతో పాటు మరో ఏడు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టే రైల్వే ప్రాజెక్టుల విషయంలో రైల్వేశాఖ విధివిధానాలు రూపొందించుకుంది. ఆయా ప్రాజెక్టులకయ్యే వ్యయంతో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 49 శాతం కేంద్రం భరించాలి. రూ. 2800 కోట్లు ఖర్చయ్యే ఆర్మూర్, ఆదిలాబాద్ మార్గానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1428 కోట్లు భరించాల్సి ఉంటుంది. తుది ఒప్పందం చేసుకునే సమయంలో సమస్య తలెత్తింది. రాష్ట్ర ప్రభుత్వం నష్టాలు భరించలేమని లేఖరాయడం, మార్పులు సాధ్యంకాదని రైల్వే బోర్డు ప్రతిలేఖ పంపిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టు ముందడుగు వేయడం లేదు.

● **ఆశ.. నిరాశ..**

ఆర్మూర్, ఆదిలాబాద్ రైలుమార్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో చేపట్టాలని నిర్ణయించగానే ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రూ. 280 కోట్లు కేటాయించింది. బడ్జెట్‌లో రూ. 280 కోట్లు కేటాయించడం వల్ల తొందరలోనే పనులు ప్రారంభవుతాయనే నమ్మకం ఏర్పడింది. పెద్దపల్లి, నిజామాబాద్ రైల్వేలైను మాదిరిగా కాకుండా వీలైనంత త్వరగా పూర్తయ్యే అవకాశముంటుందని స్థానికులు భావించారు. కానీ అంతలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో చేపట్టే పనులకు చిక్కుముడి వచ్చింది. ఈ రైల్వేలైన్ పూర్తయితే నిజామాబాద్ , నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల వారికి రైలు సౌకర్యం ఏర్పడుతుంది. ఆదిలాబాద్, హైదరాబాద్ కు నేరుగా రైలు సౌకర్యమేర్పడుతుంది. ప్రస్తుతం ఆదిలాబాద్ కు మహారాష్ట్ర మీదుగా రైల్వేలైను ఉంది. నిర్మల్ జిల్లాలో ప్రస్తుతం అతి తక్కువ రైలుమార్గం ఉంది. ఆదిలాబాద్, ఆర్మూర్ రైల్వేలైన్‌తో నిర్మల్ జిల్లాకు రైలు సౌకర్యం కలుగనుంది. కాగా ప్రజల ఆశలు వమ్ము అయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు కనిపిస్తోంది. అటు కేంద్రం షరతులు పెట్టడంతో, ఇటు రాష్ట్ర ప్రభుత్వం అందుకు నిరాకరించడంతో ప్రాజెక్టులపై అనుమానాలు అలుముకున్నాయి.

# దినఫలాలు



**అదృష్టసంఖ్యలు: 3, 8**



**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.



**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



**మిథునరాశి: (మే21-జూన్21):** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.




**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## అమరుల స్ఫూర్తియాత్ర సభ వద్ద..
# రణరంగం
**● కోదండరాం రాకముందే శిబిరం కూల్చివేత**



**ఆంధ్రజ్యోతి, కామారెడ్డి, భిక్కనూరు :** టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో చేపట్టిన అమరవీరుల స్ఫూర్తియాత్ర కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రణరంగంగా మారింది. ప్రొఫెసర్ కోదండరాం సభకు రాకుండా అడ్డుకునేందుకు రైతుల ముసుగులో కొందరు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ ముందు ఏర్పాటు చేసిన సభ వద్దకు వచ్చి అడ్డుకునే యత్నానికి దిగారు. కోదండరాం గోబ్యాక్, కాంగ్రెస్ ఏజెంట్.. గోబ్యాక్ అంటూ ప్లకార్డులను పట్టుకుని అమరవీరుల స్ఫూర్తియాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారు. టీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ దూసుకెళ్తూ సభా స్థలం వద్ద సౌండ్ బాక్స్‌లను, టెంట్‌ను కూల్చివేసి ఫ్లెక్సీలను చించేశారు. కుర్చీలతో, కోడిగుడ్లు, టమాటలతో విద్యార్థులపై దాడి చేశారు. కొందరు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాళ్లతో విద్యార్థులను తన్నుతూ, చేతులతో పిడి గుద్దులు గుద్దుతూ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు వారిని అసుపత్రికి తరలించారు. ఈ ఘర్షణలో కొందరు కోడిగుడ్లు, టమాటలు విసరడంతో సభా స్థలం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహంపై పడ్డాయి. ఇలా గంటకు పైగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు విద్యార్థి సంఘాలు, జేఏసీ నేతలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అప్పటికే ప్రొఫెసర్ కోదండరాంను భిక్కనూర్‌లోని బస్వాపూర్ వద్ద టీర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో స్థానికంగా వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో బస్వాపూర్ వద్ద కోదండరాంను, జేఏసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి భిక్కనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్పీ శ్వేతారెడ్డి భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ముందస్తు జాగ్రత్తలో భాగంగా ప్రొఫెసర్ కోదండరాంను పోలీస్ వాహనాల్లో భిక్కనూరు పోలీస్‌స్టేషన్ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ప్రజాస్వామిక బద్ధంగా అమరుల త్యాగాలను గుర్తు చేసేందుకు నిర్వహిస్తున్న అమరుల స్ఫూర్తియాత్రపై రైతుల ముసుగులో టీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని కోదండరాం ఖండిస్తున్నామన్నారు.

**● కామారెడ్డిలో ఉద్రిక్తత..**

జేఏసీ నిర్వహించిన అమరవీరుల స్ఫూర్తియాత్ర సభపై దాడి చేయడంతో కామారెడ్డిలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల స్ఫూర్తి యాత్ర కామారెడ్డికి చేరుకుంది. ఈ యాత్ర సందర్భంగా జిల్లా కేంద్రంలో బహిరంగసభను నిర్వహించాల్సి ఉంది. కోదండరాం సభాస్థలానికి రాకముందే టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతుల ముసుగులో సభా స్థలానికి చేరుకుని జేఏసీకి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేయడమే కాకుండా సభను అడ్డుకునే ప్రయాత్నాలు చేశారు. వీరికి వ్యతిరేకంగా జేఏసీ నాయకులు నినాదాలు చేస్తూ వచ్చారు. మున్సిపల్ ముందు అంబేద్కర్ విగ్రహం ఎదుట అమరవీరుల స్ఫూర్తియాత్ర సభ ఉండగా, డివైడర్ అవతల భారీ సంఖ్యలో టీఆర్ఎస్ వర్గీయులు ఉన్నారు. ఇరువర్గాలు చాలా సేపు నినాదాలతో హోరెత్తించారు. ఒక్కసారిగా విద్యార్థి సంఘాల నాయకులు తెలంగాణ ద్రోహులు ఎవరో ప్రజలకు తెలుసునని ప్రసంగం జోరుగా సాగించడంలో అప్పటికే ఆవేశంతో ఉన్న టీఆర్ఎస్ వర్గీయులు సభపైకి దాడికి వచ్చేందుకు యత్నించారు. ఈ తరుణంలో పలుమార్లు పోలీసులు అడ్డుకున్నారు. చివరికి ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరగడంలో టీఆర్ఎస్ వర్గీయులు మూకుమ్మడిగా సభపై దాడి చేసి మైకులు, సౌండ్ బాక్సులు, టెంట్‌ను పడగొట్టారు. అక్కడే ఉన్న విద్యార్థులు విద్యార్థినులపై టెంట్ పడటంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురై అక్కడి నుంచి పరుగులు తీశారు. తర్వాత విద్యార్థి సంఘాల, జేఏసీ నాయకుల మధ్య తోపులాట, దాడులు ప్రతిదాడులు జరిగాయి. పోలీసులు ఇరు వర్గాలను అడ్డుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఒక దశలో టీర్ఎస్ నేతలు విద్యార్థి సంఘాల నాయకులపై, జేఏసీ నేతలు స్టేజీ మీది నుంచి తోసేసిన సంఘటలను, దాడులు సైతం చేశారు. పోలీసులు వీరిని విడదీయడానికి తీవ్రంగా శ్రమించారు.

**● ఘర్షణలో జేఏసీ నాయకులకు గాయాలు..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అమరవీరుల స్ఫూర్తి యాత్ర సభపై టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు దాడి చేయడంతో జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఓ నాయకుడికి తలకు తీవ్ర గాయం కాగా మరో విద్యార్థి తోపులాటలో స్పృహ కోల్పోయాడు. కామారెడ్డిలో సభ వద్ద జేఏసీ నాయకులపై టీఆర్ఎస్ నేతలు కోడిగుడ్లు, టమాటలతో దాడులు చేశారు. ఈ దాడుల్లో జేఏసీ నాయకులు, విద్యార్థులపైనే కాకుండా పోలీసులు, జర్నలిస్టులపై టమాటలు, గుడ్లు పడటమే కాకుండా అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహంపై కూడా పడ్డాయి. అదేవిధంగా కుర్చీలతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్‌కు తలకు తీవ్ర గాయం కావడంతో పాటు, పలువురు విద్యార్థి సంఘాల నాయకులకు, పోలీసులకు స్వల్పంగా గాయాలయ్యాయి. గాయాలైన వారిని పోలీసులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

**● అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన..**

తమపై దాడి చేయడమే కాకుండా అంబేద్కర్ విగ్రహంపై కోడిగుడ్లు, టమాటలతో దాడి చేశారని నిరసిస్తూ జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అంతలోపే టీఆర్ఎస్ వర్గీయులు ఇక్కడి నుంచి వారందరిని తీసుకెళ్లాలని లేకుంటే గొడవ పెద్దదిగా మారుతుందని పోలీసులతో వాగ్వాదం చేశారు. దాడులు చేసి చంపుతారా.. అని విద్యార్థి సంఘాల నేతలు నినదించడంతో టీఆర్ఎస్ నాయకులు కుర్చీలను విసిరేసారు. దీంతో మళ్లీ కాసేపు అక్కడ దాడులు, తోపులాటతో మళ్లీ ఘర్షణ చోటు చేసుకుంది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వాహనాల్లో పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. తమను రెచ్చగొట్టే విధంగా నాయకులు ప్రసంగాలు చేయడంతోనే తాము స్పందించామని టీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. ఈ తోపులాటలో టీఆర్ఎస్ నాయకుడు సలీంకు టెంటుకు సంబంధించిన ఇనుపరాడ్ గుచ్చుకోవడంతో స్వల్పగాయమైంది. దీంతో ఆయనను టీఆర్ఎస్ నేతలు ఆసుపత్రికి తరలించారు.

**● కోదండరాం అరెస్టు.. స్టేషన్‌కు తరలింపు..**

అమరవీరులు స్ఫూర్తియాత్రతో ప్రొఫెసర్ కోదండరాంను జిల్లాలోని భిక్కనూరు మండలం బస్వాపూర్ వద్ద టీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. జేఏసీ , టీఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. పోలీసులు కోదండరాంతో పాటు జేఏసీ నాయకులను అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువురి మధ్య తోపులాట జరిగింది. కోదండరాంను జేఏసీ నాయకులను అరెస్టు చేసి భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోని జేఏసీ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎస్పీ శ్వేతారెడ్డి భిక్కనూరు చేరుకుని కోదండరాంను పోలీస్ వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు.

### నేడు కామారెడ్డి బంద్‌కు జేఏసీ పిలుపు

అమరవీరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడంతో పాటు, నాయకులపై టీఆర్ఎస్ నాయకుల దాడికి నిరసనగా నేడు కామారెడ్డి బంద్‌కు జిల్లా జేఏసీ పిలుపునిచ్చింది. టీఆర్ఎస్ నాయకుల చర్య గర్హనీయమని, నేటి బంద్‌ను విజయవంతం చేయాలని జేసీ జిల్లా కన్వీనర్ జగన్నాథం తెలిపారు. టీఆర్ఎస్ నాయకులుప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వెనకడుగు వేసే ప్రసక్తే లేదు..
**● జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం**

**ఆంధ్రజ్యోతి, కామారెడ్డి :** ఎంతో మంది అమరులు త్యాగఫలం, విద్యార్థులు, యువకులు, తెలంగాణ ప్రజానికం ఉద్యమ ఫలితంగా తెలంగాణను సాధించుకొని టీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని ఏర్పాటు చేసింది. కానీ ఆ టీఆర్ఎస్ తెలంగాణ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పాలించకుండా సొంత ప్రయోజనాల కోసం అధికారాన్ని వాడుకుంటుందని రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం తీవ్రంగా విమర్శించారు. అమరవీరుల తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు అమరుల స్ఫూర్తియాత్రపై రైతుల ముసుగును టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అప్రజాస్వామికం అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన మండిపడ్డారు. అమరుల స్ఫూర్తియాత్రలో భాగంగా ప్రొఫెసర్ కోదండరాం కామారెడ్డి జిల్లాకు శుక్రవారం చేరుకోగా భిక్కనూరు మండలం బస్వాపూర్ వద్ద ఆయనతో పాటు, జేఏసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా భిక్కనూరు స్టేషన్‌లోనే ప్రొఫెసర్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు అమరుల స్ఫూర్తి యాత్ర ద్వారా తెలంగాణలోని సమస్యలను తెలిపేందుకు జేఏసీ జిల్లాల్లో యాత్ర చేపట్టామన్నారు. స్ఫూర్తియాత్రకు, సభలకు పోలీసులు అనుమతిచ్చారన్నారు. అయినా టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడులు చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లాకు చెందిన మంత్రికి మంజీర ఇసుక మాఫియాతో సంబంధాలు ఉన్నాయని, ఇక్కడి ఎమ్మెల్యేలు భూ దందాలు చేస్తూ కాంట్రాక్టుల పేరిట కమీషన్లు దండు కుంటున్నారని ఆరోపించారు. బెల్లంపై నిషేధం విధి ంచడంతో రైతుల బతుకులు చిందరమయ్యాయని, నిజాంసాగర్ ప్రాజెక్టును పరిరక్షించాలని ఆయకట్టు రైతులకు మంజీర నీరు ఇవ్వాలని మాట్లాడేందుకు జిల్లాకు వస్తే తమపై రైతుల ముసుగులో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను, ప్రభుత్వంపై నిలదీస్తారనే ఆలోచనతో టీఆర్ఎస్ తమ జేఏసీ యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దాడులు చేసినా రక్తాలు కారినా అమరవీరుల స్ఫూర్తియాత్రను కొనసాగిస్తా మని ఆయన తెలిపారు. జేఏసీ నాయకులు గోపాల్‌శర్మ, పిల్లి శ్రీకాంత్, పుప్పాల రవి, రాజుగౌడ్, ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కోదండరాం

## ఉపాధి హామీ పనుల రికార్డులను తనిఖీ చేసిన సెంట్రల్ ఆడిట్ కమిటీ బృందం



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న కేంద్ర బృందం

**డిచ్‌పల్లి:** డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2016-17 సంవత్సరం తాలూకు డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాల రికార్డులను సెంట్రల్ ఆడిట్ కమిటీ బృందం ప్రతినిధులు ప్రహల్లాద్‌సింగ్, శర్మజీ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మెంట్రాజ్‌పల్లి, యానంపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి వివరాలను ఎంపీడీవో సురేందర్, ఏపీవో సౌజన్య, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, సీఏ దేవిసింగ్‌లను వారు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఉన్న ఊరులోనే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకాన్ని నిరుపేద కూలీలు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని బృందం సభ్యులు అధికారులకు సూచించారు. ప్రతీ ఒక్క కూలీకి 150 రోజుల పనిదినాలు కల్పించాలని కూలీలు వలసలు వెళ్లకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వివరాలను కూలీలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రాధాకిషన్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

● నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి

**డిచ్‌పల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాల్సిన బాధ్యత మధ్యాహ్న భోజన ఏజెన్సీలపైనే ఉందని విద్యార్థులకు వంట చేస్తున్న భోజనాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ సూచించారు. శుక్రవారం ఇందల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం పట్ల ఏజెన్సీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

- సిబ్బంది కొరతతో మొక్కుబడిగా గ్రంథాలయాల నిర్వహణ
- ఉమ్మడి జిల్లాలో భారీగా ఖాళీలు
- సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విజ్ఞానభాండాగారాలు
- నేడు గ్రంథపాలకుల దినోత్సవం

# గాడితప్పిన గ్రంథాలయాలు!

**విజ్ఞాన భాండాగారాలు, ఆధునిక దేవాలయాలు.. గ్రంథాలయాలు. గ్రంథాలయాల నిర్వహణను సక్రమంగా చేపడుతూ గ్రంథపాలకులు పాఠకుల సేవలో తరిస్తున్నారు. ఉద్యోగ ధర్మంతో పాటు పదుగురికి విజ్ఞానం పంచే ఉద్యోగులు గ్రంథపాలకులు పుస్తక నిధిని సరైన వరుసక్రమంలో ఉంచి చిన్నారులకు, పెద్దలకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచే విధులు సక్రమంగా గ్రంథపాలకులు చేపడుతున్నారు. గ్రంథాలయంలో సంస్కరణలు చేపట్టిన గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని ప్రతియేటా ఆగస్టు 12న జరుపుతున్నారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..**

**కామారెడ్డి :** విజ్ఞాన బాండగారాలు విలసిల్లాల్సిన గ్రంథాలయాలు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రంథాలయాలను పర్యవేక్షించే లైబ్రేయన్ల కొరత వేదిస్తోంది. లైబ్రేయన్ల కొరతతో పాటు సిబ్బంది కొరతతో కాలం వెల్లదీస్తున్నారు. రోజు రోజుకు పోటీ తత్వం పెరుగుతున్న కాలంలో గ్రంథాలయాలకు నిధులు లేక సిబ్బంది లేక కొట్టుమిట్టాడుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో ఒక జిల్లా గ్రంథాలయంతో పాటు 18 శాఖ గ్రంథాలయాలు, పది గ్రామీణ గ్రంథాలయాలు, 20 పుస్తక నిక్షిప్త కేంద్రాలు సేవలందిస్తున్నాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలు పట్టణ కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో గ్రంథాలయాలు సేవలు అందిస్తున్నాయి. కథలు, నవలలు, ఉద్యోగ పోటీ పరీక్షలకు సంబందించిన పుస్తకాలు, దిన పత్రికలు, వారపత్రికలు, మాస పత్రికలు గ్రంథాలయాల్లో పాఠకులకు అందుబాటులో ఉంటున్నాయి.

### ఏడు సంవత్సరాలుగా నిధుల కొరత ..

గ్రంథాలయాలకు భవనాల కొరతతో పాటు పుస్తకాల కొరత ఉంది. అంతే కాకుండా సిబ్బంది కొరత ఉంది. పుస్తకాలు కొనుగోలు చేసేందుకు ప్రతీ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసేది. 2010 నుంచి గ్రంథాలయాలకు నిధుల కొరత ఉంది. పాలక మండలిలు ఏర్పాటు చేయకపోవడంతో నిధుల మంజూరు గురించి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకరాకపోవడంతో నిధులు కొరత గ్రంథాలయాలను వెక్కిరిస్తున్నాయి. ఏ కార్యక్రమాలు నిర్వహించాలన్న గ్రంథ పాలకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులకు చెప్పుకోలేక.. కక్కలేక.. మింగలేక విధులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలు నిర్వహించినప్పుడు చేతిచమురు వదులుకుంటున్నారు. గత ఏడు సంవత్సరాలుగా గ్రంథాలయాలకు నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీల నుంచి వచ్చే సెస్స్ కూడా సకాలంలో గ్రంథాలయాలకు జమకాకపోవడంతో నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారు.

ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రంథాలయాల చైర్మన్లను ప్రకటించింది. కాని డైరెక్టర్లను పూర్తి స్థాయిలో ప్రకటించకపోవడంతో ప్రేక్షక పాత్రను చైర్మన్లు పోషిస్తున్నారు.

### 19 గ్రంథాలయాలకు నలుగురే లైబ్రేరియన్లు..

కామారెడ్డి జిల్లాలో 19 గ్రంథాలయాలు ఉండగా 10 గ్రామీణ గ్రంథాలయాలు, 20 పుస్తక నిక్షిప్త కేంద్రాలు కొనసాగుతున్నాయి. 19 గ్రంథాలయాలు ఉండగా నలుగురే లైబ్రేయన్లు ఉన్నారు. 15 లైబ్రేయన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతే కాకుండా కేవలం ఏడుగురు అటెండర్లు, 10 మంది పార్ట్ టైమ్ వర్కర్లు మాత్రమే ఉన్నారు. ఖాళీల భర్తీ చేపడితేనే గ్రంథాలయాలు పాఠకులకు పూర్తి సేవలను అందించనున్నాయి.

### గ్రంథాలయ వారోత్సవాలు ఇలా..

కామారెడ్డి జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలను ఆగస్టు 1 నుంచి 7వ తేది వరకు ని ం ్వ ిహా



నిజామాబాద్ జిల్లా గ్రంథాలయం

స్తున్నారు. నిధుల కొరతతో ఎవరైన దాతలు ఆర్థిక సహాయం అందిస్తే క్విజ్, ఎస్సేరైటింగ్, ముగ్గుల పోటీ వంటి కార్యక్రమాలను గ్రంథ పాఠకులకు విద్యార్థులకు పోటీలు నిర్వహించి వారోత్సవ కార్యక్రమాలను నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు.

### నిజామాబాద్ జిల్లాలో..

**ఇందూరు :** నిజామాబాద్ జిల్లాలోని లైబ్రె రీయన్లతో రాష్ట్ర స్థాయిలో సమావేశం ఏ ర్పాటు చేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆయాచితం శ్రీధర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి ఉత్తమ గ్రంధపాలకుల సన్మానం చేయడానికి నిర్ణయించారు. జిల్లాలో 84 లైబ్రెరీయన్ పోస్టులకు గాను కేవలం 34 మంది గ్రంథ పాలకులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. పనిభారం అదనం కావడంతో ఒక్కో గ్రంధపాల కుడు రెండు మూడు గ్రామీణ గ్రంధాలయాలను నిర్వహణ బాధ్యతను చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 44 బ్రాంచ్‌లు ఉండగా జిల్లా కేంద్రంలో ప్రధాన గ్రంధాలయం ఉంది. ఇందులో 67000 పుస్తకాలు వివిధ వయస్సులు వర్గాల వారికి అవసరమైన వారికి ఉపయోక్తమైనవి అంద ు బా టు లో ఉన్నాయి. కాగా గ్రంధపాలకుల కొరతతో గ్రామీణ గ్రంథాలయాలు మొక్కుబడిగా నడుస్తున్నాయి. భారీగా ఖాళీలు ఉండటంతో గ్రంధపాలకులపై పనిభారం అధికమవుతుండటంతో పాటు పాఠకులకు విజ్ఞానం పెంచే పుస్తకాలు అందుబాటులో ఉండడం లేదు. కేవలం వార్త పత్రికలు చదివి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది.



కామారెడ్డి జిల్లా గ్రంథాలయం

### కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంచాలి..



గ్రంథాలయాల్లో ప్రతి సంవత్సరం కొత్త పుస్తకాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ప్రతీ సంవత్సరం నిధులు మంజూరు చేస్తే గ్రంథాలయాల్లో కొత్త పుస్తకాలు అందుబాటులోకి వస్తాయి. పాఠకులకు కొత్త పుస్తకాలు రావడంతో పఠన ఆసక్తి పెరుగుతుంది. ప్రభుత్వం గ్రంథాలయాలకు పుస్తకాలను పంపించాలి.

– అరుణ్, విద్యార్థి, కామారెడ్డి

### నిధుల మంజూరు కోసం కృషి చేస్తా.



కామారెడ్డి జిల్లాలోని గ్రంథాలయాలకు నిధులు మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తా. విద్యార్థులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలను ఉపయోగించుకొని మంచి ప్రయోజకులుగా మారాలి. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– సంపత్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, కామారెడ్డి జిల్లా

## ఊరంతా.. పచ్చదనమే

పచ్చలహారం


వండ్రికల్ గ్రామంలోని ఓ ఇంటి పెరట్లో పచ్చని చెట్లు

**గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని వండ్రికల్ గ్రామంలో ఎటు చూసినా పచ్చదనంతో మురిసిపోతుంది. ప్రభుత్వం హరితహారంలో భాగంగా మొక్కలు నాటాలని ప్రచారం నిర్వహిస్తుంటే వండ్రికల్ గ్రామస్థులు మాత్రం స్వచ్చందంగా ప్రతి ఇంటిలో మొక్కలతో నింపివేశారు. ఈ గ్రామం ఎటుచూసిన పచ్చని చెట్లతో మండలంలోనే ఆదర్శంగా నిలుస్తుంది. ప్రతి ఇంటి పెరట్లో మామిడి, వేప, జామ, ఊసిరి, పండ్ల చెట్లు, పూల మొక్కలతో కిటకిటలాడుతూ ఉంటుంది. గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు లేనిదే ఉండరని గ్రామస్థులు పెర్కొన్నారు. ఈ గ్రామానికి వెళితే ఊరిలోకి వెళ్లే వరకు ఒక్క ఇళ్లు కూడా కనిపించదు. ఎటూ చూసిన చెట్లతోనే నిండిఉండడం విశేషం. ఈ గ్రామంలో ప్రతి ఒక్కరు పూలను పెంచడం వీరికి అల వాటు. మండలంలో అన్ని గ్రామాల కంటే ఈ గ్రామంలో అభివృద్దిలో ఆదర్శంగా నిలుస్తుంది. ఈ గ్రామంలో ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రతి దాంట్లో ఐకమత్యంతో అభివృద్దిని సాధించుకుంటారు. గ్రామంలో రోడ్లు, మురికి కాలువల సమస్య లేకుండా ప్రతి ఒక్కటి గ్రామస్థులు చేయిచేయి కలిపి అభివృద్దిని సాధించుకున్నారు. గ్రామంలో అభివృద్ధి లోటు అనేవి లేకుండా ఉంటుంది. ఇంటి చుట్టూ చెట్లతో నిండుకోని ఊరంతా ఒక అడవి లాగా పచ్చదనంతో ఉంటుంది.


గ్రామంలోని ఓ ఇంటిముందు ఇలా..



**దేశభవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది. దేశ నిర్మాణంలో యవతే కీలకం. భారత దేశ పునాదులన్నీ యువ కిరణాలపైనే నిర్మించబడి ఉన్నాయి. అలాంటి యువతకు ప్రేరణ, స్ఫూర్తికర్త స్వామి వివేకానంద. స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడు. ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగితేనే దేశ నిర్మాణం పటిష్టవంతంగా ఉండడంతో పాటు దేశానికి ఎనలేని సంపదగా యువత మారుతుంది. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..**

**-బోధన్**

# యువతా.. మేలుకో!

- యువతరానిదే దేశ భవిష్యత్తు
- ఒత్తిడిలో చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు
- కొరవడుతున్న తల్లిదండ్రుల పర్యవేక్షణ
- పొంచి ఉన్న ముప్పు
- నేడు ప్రపంచ యువజన దినోత్సవం

### సెల్‌ఫోన్‌తో..

ఆధునీక సాంకేతికతను అందిపుచ్చుకుని సమయం విలువ తెలియకుండా యువత బిజీబిజీగా గడుపుతోంది. సెల్‌ఫోన్‌తో ఎన్ని లాభాలు ఉన్నాయో అంతేస్థాయిలో నష్టం కూడా ఉంది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లో మునిగి తేలుతూ చాటింగ్‌లతో చెడు అలవాట్లను నేర్చుకుంటున్నారు. తల్లితండ్రుల నియంత్రణ లేకపోవడంతో నీలి చిత్రాలు చూడటం, అమ్మాయిలతో చాటింగ్ చేయడం వంటి సమస్యలు చివరకు యువతకు కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. యువత ఉద్వేగానికి లోనై అనర్థాలు కొనితెచ్చుకుంటున్నారు.

### ఫ్యాషన్‌గా సిగరేట్..

యువత సిగరేట్ తాగడం, మద్యం సేవించడం అనేక చోట్ల పార్టీలు చేసుకోవడం సాధారణంగా మారింది. స్నేహితుల బర్త్‌డేలు, న్యూఇయర్ వేడుకలు, శుభ కార్యాలలో మద్యం సేవించడం సర్వసాధారణమైంది. ఒక్కప్పుడు మద్యం షాపు ఎదుట నిలబడాలంటే పెద్దవారే వెనక్కి తగ్గేవారు. ప్రతివారం బార్లు, రెస్టారెంట్లు స్నేహితుల గదుల్లో జరిగే పార్టీలతో ఆ అలవాటకు బానిసైన యువత నేరాల బాట పడుతున్నారు. డబ్బుల కోసం తల్లిదండ్రులను కొట్టడం, దొంగతనాలకు పాల్పడటం, అత్యాచారాలు, హత్యలు, డ్రగ్స్, గంజాయి సరఫరా వంటి నేరాలకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం చూస్తూనే ఉన్నాం. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడటంతో పాటు మరికొందరిని ప్రమాదాలకు గురిచేస్తున్నారు. ఈ మధ్య యువత డ్రగ్స్, హుక్కకు బానిసవ్వడం ఆందోళన కలిగిస్తుంది.

### విలాసం కోసం..

విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు వక్రమార్గాలను ఎంచుకుంటున్నారు. మధ్యతరగతికి చెందిన కొందరు అమ్మాయిలు తమ స్నేహితులను చూసి తాము కూడా అలాగే ఉండాలన్న క్రమంతో తప్పులు చేస్తున్నారు. ఆర్థిక సమస్యలు, సహచరుల ప్రోద్బలంతో విలువల గురించి అవగాహన లేక పెడదోవ పడుతున్నారు.

సందర్భం

### నియంత్రణ మన చేతుల్లోనే..

యువత ఒక లక్ష్యాన్ని ఏర్పచుకుని ముందుకు సాగాలి. కుటుంబ విషయాలు, విధుల ఒత్తిడి కలిగిస్తే ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరిష్కరించుకోవాలి. ప్రతిరోజు వ్యాయమం చేయడం అలవాటు చేసుకోవాలి. ధ్యానం చేస్తే ఇంకా మంచిది. ప్రణయామంతో మంచి ఫలితం ఉంటుంది. ఇష్టమైన పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి. మానవ సంబంధాలు ఎంతో కీలకం. కుటుంబసభ్యులతో పాటు గడపాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. ఫోన్ అధికంగా వాడటం మంచిది కాదు. నిద్రలేమితో బాధపడే వారిలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. నిర్ణీత సమయంలో గాఢంగా నిద్రపోవాలి. దైవత్వంతో మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పిరికి తనానికి దూరంగా ఉండాలి. అనుమానలు, అసూయలకు దూరంగా ఉండాలి. ఈ రెండు అనర్థాలని వివేకానందుడు సూచించాడు. నాయకత్వ లక్షాలు పెంపొందించుకోవాలి. ఏదైన సాధించగలమనే నమ్మకం కలిగిఉండాలి.

### సినిమాల ప్రభావం ఎక్కువగా ఉంది..



ఈ మధ్యకాలంలో వస్తున్న సినిమాలతో యువత చెడుమార్గాలు ఎలా నేర్చుకోవాలనే అంశంపై సినిమాలు వస్తున్నాయి. ఆ సినిమాల ప్రభావంతోనే యువత చెడిపోతున్నారు. అలాంటి సినిమాలకు యువత దూరంగా ఉండాలి. అప్పుడే యువత చెడు మార్గాల నుండి యువత బయటకు వచ్చి మనము ఉన్నతంగా ఎదగడానికి మనకు ప్రపంచం కావాలి. ఎదిగిన తర్వాత ప్రపంచానికి మనం కావాలనే నిర్దేశాన్ని పెంచుకోవాలి.

-కార్తిక్, జనచైతన్య యూత్ అధ్యక్షులు, చిక్కడ్‌పల్లి

### యువతను భవిష్యత్‌తరాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలి..



యువత రాబోయే భావితరాలకు ఆదర్శవంతులుగా ప్రభుత్వాలు తీర్చిదిద్దాలి. ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాలలో యువజన సంఘాలతో వారుచేయాల్సిన కార్యాచరణతో పాటు స్వయం ఉపాధిమార్గాలపై అవగాహన పెంచాలి. ప్రభుత్వాలు యువజన సంఘాలకు ప్రత్యేకంగా సబ్సిడీ రుణాలను అందిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి.

-రాజశేఖర్, యువజన సంఘాల మండల అధ్యక్షుడు, ఎడపల్లి



# SUPERHIT.. నేడే చూడండి




## సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

# BLOCKBUSTER నేడే చూడండి




PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX LIVE THE MOVIE GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX LIVE THE MOVIE M.P. Mall KACHIGUDA ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas you matter! AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas you matter! SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

## సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

**మల్లిఖార్జున** - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

**కోణార్క్** - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

**పద్మావతి** కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

**శివపార్వతి** - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

**శ్రీరాములు** - మూసాపేట 11.30,2.30,6.30,9.30

**లక్ష్మీకళ** - మూసాపేట 11.30,6.20,9.30

**సినీటౌన్** - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

**శివ** ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

**షా** ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

**రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

**మంజు** - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

**SVR శివశక్తి** - కాప్రా 11.00,2.00,6.00,9.00

**భుజంగ** - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

**ఇంద్ర** - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

**లక్ష్మీకళ** - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

**సెన్సేషన్** సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

**శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

**శ్రీకృష్ణ** ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

**సెలక్ట్** - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

**విష్ణు** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

**గెలాక్సీ** - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

**విజేత** - బోరబండ 11.00,2.00,6.00,9.00

**BR హైటెక్** - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

**రామకృష్ణ** - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

**SV సినీస్క్వేర్** - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

**సాయిరాజా** - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

**మెట్రో** - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

**శ్రీప్రేమ** - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

**కృష్ణ** సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

**స్వప్న** ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

**జగదాంబ** - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

**జ్యోతి** - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

**కృష్ణ** సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

**మహేశ్వరి** - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

**వెంకటేశ్వర** - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం




# సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45

PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25

PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15

PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35

PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20

BIG Cinemas బిగ్‌సినీమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30

BIG Cinemas బిగ్‌సినీమాస్ - శామీర్‌పేట్ 10.30PM

Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00

Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM

TIVOLI టివోలి ఎ/సి - 11.00,4.50,7.50

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40

MIRAJ మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10

ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15

INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30

INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00

ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25

ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40

ASIAN SHIVA GANGA ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

MULTIPLEX BVK బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45

Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30

ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30

GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30

ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

## వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

## ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

## కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

## నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

## మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

## నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

## ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

## మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

## రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఆంధ్రజ్యోతి
16
బాన్సువాడ
కామారెడ్డి । శనివారం 12 ఆగస్టు 2017
బాన్సువాడ । బీర్కూర్ । నసురుల్లాబాద్

## నాలుగు రోజుల పాటు బ్యాంకులకు సెలవు

బాన్సువాడ టౌన్: అసలే అరకొర నగదు, పనిచేయని ఏటీఎంలతో సమస్యలు ఎదుర్కొంటున్న ఖాతాదారులకు వరుస సెలవుల రూపంలో మరిన్ని ఇబ్బందులు పెరగనున్నాయి. అదేలా అంటారా బ్యాంకులకు నాలుగురోజుల పాటు సెలవులు వస్తున్నాయి. 12న రెండో శనివారం, 13న ఆదివారం, 14న కృష్ణజన్మాష్టమి, 15 స్వాతంత్ర దినోత్సవం రావడంతో నాలుగు రోజుల పాటు బ్యాంకులు కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. 25నుంచి కూడా బ్యాంకులకు మూడు రోజుల పాటు సెలవులు రానున్నాయి. 25న వినాయకచవితి, 26న నాల్గవ శనివారం 27న ఆదివారం కావడంతో ఈ మూడు రోజులు కూడా బ్యాంకుల్లో కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి.

ఇంటర్వ్యూ

## పట్టణంలో పారిశుధ్య పనులు చేపడుతున్నాం



రమేష్, జీపీ ఈవో, బాన్సువాడ

**ఆంధ్రజ్యోతి:** బాన్సువాడ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ లోపించిందని ఆరోపణలు ఉన్నాయి?

**ఈవో:** గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. ప్రతీ కాలనీకి ఇద్దరేసి పారిశుధ్య కార్మికులను పురమాయిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** గ్రామపంచాయతీలో ఎంతమంది కార్మికులు ఉన్నారు?

**ఈవో:** గ్రామపంచాయతీలో మొత్తం 91 మంది కార్మికులున్నారు. కొంతమంది కార్మికులు ప్రతీరోజు విధులకు గైర్హాజరవుతున్నారు. వారిపై చర్యలు తీసుకుంటాం.

**ఆంధ్రజ్యోతి:** పలు కాలనీల్లో విద్యుత్ వీధి దీపాలు లేకపోవడంతో కాలనీలు అంధకారంగా మారాయి?

**ఈవో:** విద్యుత్ వీధి దీపాలను అన్ని కాలనీల్లో ఏర్పాటు చేయిస్తున్నాం. ఎక్కడైనా వీధి దీపం వెలగనట్లయితే స్థానికులు, గ్రామపంచాయతీలో ఫిర్యాదును అందించాలి.

**ఆంధ్రజ్యోతి:** వర్షాకాలంలో దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. వీటి నివారణకు ఏ చర్యలు తీసుకున్నారు?

**ఈవో:** దోమలు వృద్ధి చెందిన మాట వాస్తవమే. దోమల నివారణకు అత్యాధునిక యంత్రం ద్వారా కాలనీల్లో స్ప్రే చేయిస్తాం.

లెన్స్ స్టోరీ

## అధ్వానంగా కాలనీ పరిసరాలు



శ్రీరామ కాలనీలో రోడ్డుపై నిలిచిన నీరు

బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీలో ఏళ్ల తరబడి మురికి పేరుకుపోయి ఉంటుంది. ప్రతీ వర్షాకాలంలో రోడ్లపైనే నీరు నిలుస్తున్నా అధికారులు మాత్రం కనీసం కన్నెత్తి చూసిన పాపన పోలేదు. దీంతో కాలనీవాసుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా వర్షపునీరు, మురికినీటితో కలిసి కాలనీ రోడ్లు నదిని తలపిస్తాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారాన్ని చూపాలని స్థానికులు కోరుతున్నారు. (-బాన్సువాడ టౌన్)

# మద్యమా.. మజాకా..

- వైన్స్ షాపు ముందే తాగుతున్న వైనం
- ఇబ్బందుల్లో ప్రజలు, వ్యాపారులు

బాన్సువాడ టౌన్: చూడప్ప సిద్దప్పా.. మందు బాటిల్‌లోని లాస్టు సిప్‌తాగితే.. వచ్చే కిక్కే వేరప్పా. ఇది మన మందుబాబులు పాలో అవుతున్న సరికొత్త ట్రెండ్. అంతటితో ఆగకుండా మందుబాబులం, మేము మందుబాబులం మందుతాగితే మాకు మేమే మహారాజులం అంటు కిక్కులో మునిగిపోతున్నారు. అవునండి మద్యమా మజాకా మరీ. మందుబాబులు విచ్చల విడిగా, ఎక్కడపడితే అక్కడే మద్యం తాగేస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారు. ఇదేమిటని అడిగితే పైపైకి వచ్చి దుర్భాషలాడడం మందు బాబులకు పరిపాటు అయిపోయింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మద్యనిషేదం అమలు అవుతుందనుకుంటే రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని పలువురు మేధావులు వాపోతున్నారు. వాస్తవానికి నిబంధనలకు లోబడి మద్యం షాపులకు లైసెన్సులు ఇవ్వాల్సి ఉండగా అబ్కారీ శాఖ అధికారులు ఇష్టారీతిన లైసెన్సులను జారీ చేయడం సమంజసం కాదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నువ్వు తాగడమే గొప్ప.. లేకుంటే ఖజానాకు పెద్దదిప్పా.. అన్న చందంగా ప్రభుత్వ తీరు మారిందని మద్యం వ్యతిరేకులు పేర్కొంటున్నారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపడుతూ ప్రజల ఆరోగ్యాలను కొల్లగొడుతూ ఖజానాను నింపడం ఎంతమేరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా మద్యంబాబులు మాకేమి అడ్డం ప్రభుత్వం అండగా ఉండగా అనుకుంటు నిత్యం మద్యం తాగుతూనే ఉన్నారు. వైన్‌షాపుల ముందే బాటిల్ మూతను తీసి మందు తాగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఓ వైన్‌షాపు ముందు మద్యం తాగడం మందుబాబులకు పరిపాటు అయిపోయింది. దీంతో చుట్టుప్రక్కల ఉన్న వ్యాపారులు, దారినవెళ్లే ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇంత జరుగుతున్నా అబ్కారీశాఖ అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అబ్కారీశాఖ అధికారులు బహుశామత్తులో జోగుతున్నారేమోనని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వైన్‌షాపుల ముందు మద్యం సేవించకుండా గట్టిచర్యలు చేపట్టాలని వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వం పునరాలోచించి మద్య నిషేధాన్ని అమలు చేస్తే బాగుంటుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.




వైన్స్‌షాపు ముందు మద్యం తాగుతున్న మందుబాబులు

## నేడు విద్యాసంస్థల బంద్

బాన్సువాడ టౌన్: కామారెడ్డి పట్టణంలో శుక్రవారం విద్యార్థి నాయకులపై జరిగిన దాడికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు విద్యార్థి సంఘాలనాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బంద్‌కు విద్యాసంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని, బంద్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ముందు వార్డు సభ్యుడి నిరసన

- సర్పంచ్, అధికారులపై అసహనం



నిరసన తెలుపుతున్న వార్డు సభ్యుడు

బాన్సువాడ టౌన్: బాన్సువాడ గ్రామ పంచాయతీ సర్పంచ్, అధికారుల పనితీరు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని 9వ వార్డు సభ్యుడు గంగాధర్ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. కార్యాలయం ముందు బైఠాయించి పట్టణంలోని సమస్యలు పరిష్కరించేంత వరకు నిరసన తెలుపుతానని స్పష్టం చేశాడు. పట్టణంలో పలు చోట్ల వీధి దీపాలు లేక కాలనీలు చీకటిమయంగా తయారయ్యాయని, పారిశుధ్య నిర్వహణ కూడా సక్రమంగా చేపట్టడం లేదని ఆయన మండిపడ్డాడు. అంతేకాకుండా అభివృద్ధి పనులు చేపడితే బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరు వినిపించుకోకపోవడంతోనే తాను జీపీ ముందు ఇలా నిరసన వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఉపసర్పంచ్ ఖాలేక్, కార్యదర్శి రమేష్ మరో వార్డు సభ్యుడు బాడి శ్రీనివాస్, సలీం, పలువురు నచ్చచెప్పినప్పటికీ బాన్సువాడలో అభివృద్ధి పనులు జరిగితేనే తాను నిరసనను విరమిస్తానని ఆయన తేల్చి చెప్పారు. లేనిపక్షంలో ప్రతీరోజు కార్యాలయం ముందు బైఠాయిస్తానని ఆయన హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యం అంటే ఇదేనా?

- ప్రొ. కోదండరాం అరెస్టు అమానుషం
- రోడ్డెక్కిన విద్యార్థులు

బాన్సువాడ టౌన్: ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? అమరుల స్ఫూర్తి యాత్ర చేపట్టిన టీజేఏసీ చైర్మెన్ ప్రొ. కోదండరాం పోలీసులు అరెస్టు చేయడం అమానుషం అని సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు, విద్యార్థి సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. ప్రొ. కోదండరాం అరెస్టును నిరసిస్తూ శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద ఏబీవీపీ, టీజీవీపీ ఎస్ఎఫ్ఐ, జీవీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ రాస్తారోకోతో రోడ్డుకిరువైపులా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విద్యార్థి నాయకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రొ. కోదండరాంను తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు కోనాల గంగారెడ్డి, ఖలీల్, నరేష్ రాథోడ్, హన్మండ్లు యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

**బీర్కూర్ మండలంలో..**

**బీర్కూర్:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గొంతును నొక్కేస్తున్నారని బీర్కూర్ మండల జేఏసీ, కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రను నిర్వహిస్తుండగా పోలీసులు, టీఆర్ఎస్ నాయకులు గుండాళ్లలాగా వ్యవహరించారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు బీర్కూర్ మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద గల తెలంగాణ తల్లి వద్దకు చేరుకుని ప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా కో-కన్వీనర్ మాదవ్ యాదవ్, కన్వీనర్ రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కిషోర్‌యాదవ్, పోగు నారాయణ, రాచప్ప, అబ్దుల్ అహ్మద్, ఓంకార్, గట్టు వీరేశం, అంబర్‌సింగ్, నారం హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయాలుగా గురుకుల పాఠశాలలు

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఆజాద్

బీర్కూర్/బాన్సువాడ: ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఉన్నతమైన విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినప్పటికీ అవి సమస్యలకు నిలయాలుగా మారాయని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఆజాద్ పేర్కొన్నారు. శుక్రవారం బాన్సువాడ, బీర్కూర్ మండలాలలోని మైనార్టీ, బీసీ, ఎస్సీ గురుకుల పాఠశాలలను పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జీపు జాత కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో ఫర్నిచర్ సౌకర్యాలు లేవని, తరగతి గదులు లేక విద్యార్థులు నిద్రించాలంటే దోమల సమస్య, గదుల కొరతతో నిద్రించడానికి నానా అవస్థలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. మౌలిక సదుపాయల కల్పనలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల హామీలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నాణ్యమైన విద్యనుఅందిస్తానని మాయ మాటలు చెప్పి విద్యార్థులను పక్కదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. సీఎం కేసీఆర్ మాటలే తప్పా, చేతలు లేవని ఆయన అన్నారు. వెంటనే గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మౌలిక సదుపాయల కల్పన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా గురుకులాల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య విషయంలో పట్టించుకోవడం లేదని వెంటనే ప్రతీ ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించి గొప్ప చదువులు చదివే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిని భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ బాన్సువాడ అధ్యక్షుడు కార్తిక్, కామారెడ్డి డివిజన్ కార్యదర్శి విఠల్, ఎల్లారెడ్డి డివిజన్ ఇంచార్జి నరేందర్, పీడీఎస్‌యూ నాయకులు సురేష్, రమేష్, చంద్రశేఖర్, నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

## వాహనదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఎస్సై

**పిట్లం:** మండలంలో వాహనదారులు ప్రయాణికులను తరలించే వారు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు ఇన్స్యూరెన్స్, ఫిట్‌నెస్, డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తె వారిపై కేసు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. నింబంధనలు పాటిస్తె ప్రమాదాలు అరికట్టగల్గుతామని ఆయన పేర్కొన్నారు.

### ఇంటర్వ్యూ

## త్వరలో కుర్మ సంఘాల సభ్యులకు గొర్రెలను పంపిణీ చేస్తాం



యునూస్, పశుసంవర్ధక శాఖాధికారి

**ఆంధ్రజ్యోతి:** మండలంలో ఎన్ని కుర్మ సంఘాలు ఉన్నాయి?

**అధికారి:** మండలంలో 17గ్రామ పంచాయతీల్లో 17సంఘాలున్నాయి. వాటిలో 476మంది సభ్యులున్నారు. మొదటి విడతలో 235మంది సభ్యులకు త్వరలో గొర్రెలను పంపిణి చేయనున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మండలంలో గొర్రెలు, మేకలు ఎన్నిఉన్నాయి?

**అధికారి:** గొర్రెలు, మేకలు 36వేలు ఉన్నాయి. సీజనల్ వ్యాధులైన గుండె, జబ్బు వ్యాపు, గాలికుంటు వ్యాధులు సోకకుండా టీకాలు వేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మండలంలో గిరిరాజ, వనరాజ కోళ్ల కోసం ఎంత మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు?

**అధికారి:** 14 మంది రైతులు గిరిరాజ, వనరాజ కోళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కోక్క రైతుకు 45కోళ్ల చొప్పున రూ. 810 లకు అందించనున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మండలంలో రైతులకు గడ్డి విత్తనాలు రాయితీపై అందించేందుకు ఎలాటి చర్యలు చేపడుతున్నారు ?

**అధికారి:** గత యాసంగి నుంచి గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. 75 శాతం రాయితీపై రూ. 47కు 5కిలోల గడ్డి విత్తనాలను అందిస్తాం. ఆసక్తి గల రైతులు ఆసుపత్రిని సందర్శించాలన్నారు.

### లెన్స్ స్టోరీ

## కనుమరుగవుతున్న బోర్డు




బోర్డును అల్లుకున్న మొక్కలు ఇలా..

నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి శివారులో ఉన్న 161వ జాతీయ రహదారిపై గ్రామాలను, కి.మీ లను సూచించే బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుండడంతో సూచిక బోర్డులు ముళ్లపొదలు అల్లుకున్నా వాటిని తొలగించక పోవడం గమనార్హం. గ్రామాలు కి.మీలు తెలియక వాహనదారులు, ప్రజలు తికమకపడుతున్నారు. (-నిజాంసాగర్)

# ఆసుపత్రిని ఎప్పుడు ప్రారంభిస్తారు సారూ!

● శిథిలావస్థకు చేరిన యునాని ఆసుపత్రిలో వృథాగా ఉన్న మందులు






ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ యునాని వైద్యశాల.. అచ్చంపేట్‌లో శిథిలావస్థకు చేరిన ఆసుపత్రి

**నిజాంసాగర్:** యునాని వైద్యం అందరికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో యునాని ఆసుపత్రులను ఏర్పాటు చేసి వైద్యసేవలు అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నప్పటికీ లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన యునాని ఆసుపత్రి భవనాలను ప్రారంభించడం మరిచిపోతున్నారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామంలో దాదాపు 60సంవత్సరాల కింద యునాని ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. అప్పట్లో సొంత భవనం నిర్మాణం చేయకుండా నీటిపారుదలశాఖ క్వాటర్స్‌లోనే ఆసుపత్రిని కొనసాగిస్తూ వచ్చారు. నీటి పారుదల శాఖ క్వాటర్లు శిథిలావస్థకు చేరడంతో ఆసుపత్రిలో ఉన్న మందులు, ఫర్నీచర్ లు శిథిలావస్థకు చేరుతున్నా, అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం గమనార్హం. ఈ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించాల్సిన డాక్టర్ సక్రమంగా రాకపోవడంతో ఎప్పుడు డాక్టర్ కుర్చీ ఖాళీగా దర్శనమిస్తుంది. ఆసుపత్రిలో ఉన్న మందులు తుప్పుపట్టి పోతున్నా అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిందే ఈ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందిస్తామని హామీ ఇచ్చిన ఫలితం లేకపోవడం గమనార్హం. ఈ ఆసుపత్రిని మండల కేంద్రానికి మార్చేందుకు రెండేళ్ల కిందట మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం సమీపంలో యునాని ఆసుపత్రిని నిర్మించినా ప్రారంభించాలన్నా ఆలోచన అధికారులకు లేకుండా పోవడం విశేషం. మండలంలో కొత్తగా నిర్మించిన ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతీ ఇంట్లో మరుగుదొడ్లు ఉంటేనే సంక్షేమ పథకాలు వర్తిస్తాయి

● ఎంపీడీవో సాయిబాబా

**బిచ్కుంద:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటె ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని ఎంపీడీవో సాయిబాబా అన్నారు. శుక్రవారం మరుగుదొడ్ల నిర్మాణంలో పూర్తిగా వెనకబడిన సిర్‌సముందార్ గ్రామంలో మంజూరైన మరుగుదొడ్లలను ఇంటింటికీ తిరిగి ముగ్గువేసి పనులను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిబాబా మాట్లాడుతూ గ్రామాలలో మరుగుదొడ్డి లేని ఇంటి వారికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు రాకుండా నిలిపి వేయడం జరుగుతుంది. పది రోజులలో సిర్‌సుముందార్ గ్రామంలో వందశాతం మరుగుదొడ్డు నిర్మాణం పూర్తి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, తహసీల్దార్ గోవర్ధన్, వ్యవసాయ అధికారి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## హరితహారంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

● మండల సర్వసభ్యసమావేశంలో ప్రజాప్రతినిధులకు వినతి

**మద్నూర్:** హరితహారం పథకంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. శుక్రవారం మండల సర్వభ్య సమావేశం వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులతో, అధికారులతో హరితహారం విజయవంతం చేయాలని కోరారు. మండలానికి 9.20లక్షలు మొక్కలు నాటే లక్ష్యం ఉందని వాటిలో 5246మొక్కలు నాటడం జరిగిందని మీరందరూ సహకరిస్తే మరో 40శాతం మొక్కలు నాటడం పూర్తి అవుతుందని అన్నారు. ఆ తరువాత మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజాప్రతినిదులు సభా దృష్టికి తీసుకురావడంతో అధికారులు వాటిని నోట్ చేసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు పనులు చురుకుగా సాగుతున్నాయని పంచాయతీ రాజ్ ఏఈ సురేష్ తెలిపారు. వరిపంటకు ఫసల్‌బీమా 31వరకు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి స్వప్న సూచించారు. మండల కేంద్రం నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని సభ్యులు తీర్మాణం చేసి ఆర్టీసీ అధికారికి తెలిపారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ బస్వరాజ్ పటేల్, సింగిల్ విండో అధ్యక్షుడు పండిత్‌రావ్, అశోక్, ఏపీఎం రవీందర్, ఆర్ఐ సత్యనారాయణ, సూపర్‌వైజర్ వినోద, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గణేశ్, పర్యవేక్షణ అధికారి శ్రీరాములు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

## రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలి

● ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్

**బిచ్కుంద:** బ్యాంక్‌లో పంట రుణాలు పొందిన రైతులు వాటిని సకాలంలో చెల్లించాలని బిచ్కుద ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా బ్యాంక్ లావాదేవీలు సక్రమంగా, ప్రతీ సంవత్సరం పొందిన రుణాలు చెల్లించిన పదిమంది రైతులను బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు రుణాలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల వడ్డీ పెరిగిపోయి నష్టపోవడమే కాకుండా ప్రభుత్వం ఇస్తున్న వడ్డీలేని రుణానికి అనర్హులు అవుతున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా బ్యాంక్ ఖాతా ఉండి ఎలాంటి లావాదేవీలు జరుపకపోయిన రైతుల ఖాతాలు నిలిచిపోయి ప్రభుత్వ రుణమాఫీ కూడా జమ కాలేకపోయిందని బ్రాంచి మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు కార్తిక్, శివకుమార్, రవితేజ, బ్యాంక్ క్యాషియర్ అర్షాద్, తదితరులు పాల్గొన్నారు.



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్

## శ్మశాన వాటిక స్థలం కబ్జా

● గ్రామస్థులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



బరంగెడ్డిలో శ్మశాన వాటికలో కబ్జా చేసుకున్న స్థలం

**బీర్కూర్:** మనిషి బతికి ఉన్ననాళ్లు ఇది నాది అదినాది అంటూ స్వార్థంతో జీవిస్తాడు. చివరి శ్వాస విడిచేటప్పుడు కానీ తాను సంపాదించింది ఏది కూడ తనతో రాదని తెలుసుకొని పరలోకానికి ప్రయాణం అవుతాడు. ఇదిలా ఉండగా బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలలోని పలు గ్రామాలలో శ్మశాన వాటికలు కబ్జాకు గురవుతున్నాయి. దీంతో ఎవరైనా మృతి చెందితే ఆ మృత దేహాలను ఖననం చేసేందుకు స్థలం లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామంలోని స్మశాన వాటిక స్థలాన్ని ఓ వ్యక్తి దర్జాగా కబ్జా చేసుకుని, పంటను సాగు చేస్తున్నాడు. ప్రతి యేట ఒక్కో గుంటను కబ్జా చేసుకుంటుపోగా రెండు ఎకరాల వరకు కబ్జా చేసి బరి తెగించాడు. ఈ వ్యవహారంపై గ్రామస్థులు పలు మార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకున్న పాపాన పోలేదు. బరంగెడ్గి గ్రామంలో సుమారు నాలుగువేల జనాభా ఉంది. అయితే ప్రభుత్వం కొన్నాళ్ల క్రితం అన్ని కులాల వారికి కలిపి 2.30 ఎకరాలను శ్మశాన వాటిక కోసం కేటాయించింది. కొన్నాళ్ల నుంచి కొంతమంది శ్మశానవాటికి రెండు ఎకరాల స్థలాన్ని కబ్జా చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. చివరకు 30 గుంటల స్థలం మాత్రమే మిగిలిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు నసురుల్లాబాదు మండలంలోని అంకోల్, బొమ్మన్‌దేవుపల్లిలో కూడా శ్మశానవాటిక కబ్జా వివాదం కొనసాగుతుంది.

### సర్వే చేయించి, న్యాయం చేస్తాం: తహసీల్దార్



శ్మశాన వాటిక స్థలంపై సర్వే చేయించి గ్రామస్థులకు న్యాయం చేస్తాం. ఒకవేళ కబ్జాకు ఎవరైనా పాల్పడితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం. నాకు ఇప్పటి వరకు ఈ కబ్జా విషయమై ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. గతంలో ఉన్న అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేసి ఉండవచ్చు.

# 1976 మే 25 ఏ వారం అవుతుంది?

Panditi Meenakshi Pavan
Senior Faculty



**Competitive Exams Special**

## మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

| | | |
|---|---|---|
| 8 | 5 | 961 |
| 7 | 8 | 522 |
| 9 | 3 | ? |

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి




ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

**26 - 30**

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

**31 - 35**

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

**37 - 38**

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) డి | 7) ఎ | 13) ఎ | 19) సి | 26) ఎ | 33) బి |
| 2) ఎ | 8) సి | 14) బి | 20) ఎ | 27) బి | 34) సి |
| 3) సి | 9) బి | 15) ఎ | 21) బి | 28) డి | 35) ఎ |
| 4) ఎ | 10) ఎ | 16) సి | 22) ఎ | 29) సి | 36) బి |
| 5) బి | 11) సి | 17) బి | 23) సి | 30) ఎ | 37) బి |
| 6) సి | 12) బి | 18) డి | 24) ఎ | 31) బి | 38) ఎ |
| | | | 25) డి | 32) సి | |

**ఉద్యోగాలు** JOBS

## టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
**డిసిసిబి బ్యాంకులు:** హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
**వయసు:** 55 ఏళ్లు మించరాదు
**అర్హత:** పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
**దరఖాస్తు ఫీజు:** రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
**దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 7
**చిరునామా:** Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
**వెబ్‌సైట్:** www.tscab.org

**స్కాలర్‌షిప్**

## టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
**రిజిస్ట్రేషన్ లింక్:** http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
**వెబ్‌సైట్:** www.time4education.com

# మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

## మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

## పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....................
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రధనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) సి | 9) బి | 17) ఎ | 27) ఎ | 37) సి | 47) డి |
| 2) బి | 10) సి | 18) ఎ | 28) ఎ | 38) ఎ | 48) సి |
| 3) ఎ | 11) సి | 19) సి | 29) బి | 39) బి | 49) ఎ |
| 4) డి | 12) ఎ | 20) బి | 30) ఎ | 40) సి | 50)డి |
| 5) బి | 13) సి | 21) ఎ | 31) ఎ | 41) బి | 51) సి |
| 6) ఎ | 14) బి | 22) ఎ | 32) సి | 42) సి | 52) సి |
| 7) డి | 15) డి | 23) ఎ | 33) డి | 43) బి | 53) సి |
| 8) సి | 16) డి | 24) సి | 34) బి | 44) సి | 54) బి |
| | | 25) ఎ | 35) సి | 45) ఎ | 55) బి |
| | | 26) సి | 36) డి | 46) బి | |

## JOBS ఉద్యోగాలు

### పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 18
**విభాగాలవారీ ఖాళీలు:** అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 12
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 21
**వెబ్‌సైట్:** www.pjtsau.ac.in

### ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 21 (మహిళలకు 3, పురుషులకు 18)
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 22
**వెబ్‌సైట్:** www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

### విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
**మొత్తం ఖాళీలు:** 158
**విభాగాలవారీ ఖాళీలు:** ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**అర్హత:** 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
**వయసు:** ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
**స్టయిపెండ్:** నెలకు రూ.3542
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
**వేదిక:** Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
**వెబ్‌సైట్:**
http://www.vssc.gov.in/VSSC V4/images/

### కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**గ్రాడ్యుయేట్ అప్రెంటిస్** **ఖాళీలు:** 72
**విభాగాలవారీ ఖాళీలు:** ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
**అర్హత:** సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**స్టయిపెండ్:** నెలకు రూ.8,000
**టెక్నీషియన్ అప్రెంటిస్** **ఖాళీలు:** 100
**విభాగాలవారీ ఖాళీలు:** ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
**అర్హత:** సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**స్టయిపెండ్:** నెలకు రూ.7,000
**ఎంపిక:** అకడమిక్ మెరిట్ ఆధారంగా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**వెబ్‌సైట్:** www.cochinshipyard.com/ career/ Notification

# జిరాక్స్ పత్రాలే ఆహారభద్రత కార్డులు

● కొత్త రేషన్ కార్డులు వచ్చేది ఎప్పుడో? ● త్వరలోనే ఈ-పాస్ విధానం అమలు ● నిరాశ నిస్పృహలో లబ్ధిదారులు

**కామారెడ్డి :** బోగస్ రేషన్ కార్డులను తొలగించేందుకు అన్ని రేషన్ దుకాణాల్లో సరుకుల పంపిణీలో ఈ -పాస్ విదానాన్ని అమలు చేయాలని పౌర సరఫరాల శాఖ బావిస్తుంది. దాంట్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ పాస్ విదానం అమలు చేస్తామని ఆ తర్వాతనే కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిర్వహిస్తామని ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కొత్త రేషన్ కార్డుల కోసం లబ్ధిదారులు మరికొంత కాలం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్త కార్డులను గత ఏడాది నవంబర్‌లోనే జారీ చేస్తామని ప్రకటించినా.. ఆధార్ సంఖ్యలతో కార్డుల అనుసందానం ప్రక్రియను చేపట్టారు. అనుసందానం అనంతరం బోగస్ కార్డులు ఏరివేసి ఏప్రిల్ నెలలో నూతన కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత శాఖ పరమైన జాప్యం జరిగి అప్పటి నుంచి ఇప్పటి వరకు కార్డుల విషయంలో అతీగతీ లేకుండాపోయింది.

### జిరాక్స్ పత్రాలే దిక్కు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటిన అర్హులైన నిరుపేదలకు ఎలా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలో ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వందలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కొత్త పథకాలు ప్రవేశ పెడుతున్న సమయంలో నూతన రేషన్ కార్డుల జారీ పై ఉన్నతాధికారులు దృష్టి పెట్టకపోవడంతో దరఖాస్తులు చేసుకున్న ప్రతీ ఒక్కరు ఆందోళనకు గురవుతున్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి శాశ్వతంగా కార్డులు అందించాలని గత ఏడాది కొంత కసరత్తు జరిగింది. అయితే నకిలి కార్డులు ఎక్కువగా ఉన్నట్లు తెలడంతో ప్రభుత్వం పలుమార్లు చౌక ధరల దుకాణాల డీలర్లతో సమావేశాలు నిర్వహించి నకిలీల ఏరివేతకు సహకరించాలని కోరింది. ఈ మేరకు డీలర్లు తమ వద్ద ఉన్న రేషన్ కార్డులను ఆయా తహసీల్దార్ల సమక్షంలో సరెండర్ చేశారు. ప్రభుత్వం కూడా అనర్హులు పొందిన కార్డులను వెంటనే తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసి ప్రత్యేక పెట్టేలో వేయాలని సూచించారు. అనర్హులు కార్డులు కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో చాలా మంది తమ వద్ద ఉన్న వాటిని స్వచ్ఛందంగా పెట్టేల్లో వేశారు. ఆ తర్వాత అమలులో ఉన్న రేషన్ కార్డుల్లో డబుల్ ఎంట్రి వివాదం ముందుకు వచ్చింది. చాలా కుటుంబాలు తెల్ల రేషన్ కార్డులోని కుటుంబ సభ్యుల వివరాలను రెండు చోట్ల నమోదు చేయించి రెండు చోట్ల లబ్ధిపొందుతు న్నారు. ఇలా కూడా పక్కదారి పట్టించడంతో రేషన్ కార్డుల్లో నమోదు చేసుకున్న సభ్యులు ఆ కుటుంబానికి చెందిన వారేనా ..? లేదా ..? అనే విషయాన్ని ధృవీకరించుకోవడానికిగాను లబ్ధిదారుల వివరాలను పూర్తి స్థాయిలో పారదర్శకంగా సేకరించేందుకు శ్రీకారం చుట్టారు.

### ఆధార్.. బేజార్..

ఆధార్ కార్డు సంఖ్య ద్వారా కార్డులను అనుసాదనం చేసే ప్రక్రియను చేపట్టారు. రేషన్ కార్డుల్లో నమోదైన కుటుంబ సభ్యుల కార్డులతో రేషన్ కార్డులను అనుసందానించారు. ఈ విదానంలో కూడా కొన్ని అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఆధార్ అనుసందానం చేసిన వారందరికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాల్సి ఉంది. ఇంకా ఇవ్వలేదు. దీంతో సమగ్ర సర్వేతో కూడిన వివరాలతో పాటు ఆన్‌లైన్ ఆదార్ వివరాలతో కూడిన నకల్ పత్రాన్ని ఇచ్చి వాటినే రేషన్ కార్డులుగా ఉపయోగించుకొని సరుకులు తీసుకోవాలని సూచించారు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆన్‌లైన్‌లో రేషన్ కార్డుల కొత్త నెంబర్లు రాకపోవడం, కుటుంబ సభ్యుల పేర్లలో కొన్ని మాత్రమే ఉండడం, మిగతావి లేకపోవడంతో సరుకుల తక్కువగా ఇస్తున్నట్లు లబ్ధిదారులు చాలా సార్లు తహసీల్దార్లకు ఫిర్యాదులు చేశారు. తహసీల్దార్లు ఈ కొత్త విదానంతో చికాకు పడిన సందర్భాలు ఉన్నాయి. లబ్ధిదారులు ప్రతీ నెల రేషన్ దుకాణాల్లో డీలర్లకు జిరాక్స్ పత్రాలను ఇచ్చి సరుకులను తీసుకునే పరిస్థితి ఏర్పడింది. కొత్తగా కార్డులు ముద్రించి ప్రజలకు ఇచ్చేంత వరకు జిరాక్స్ పత్రాలే రేషన్ కార్డులుగా చేలామని చేసుకోవాల్సి వస్తుందని పలువురు రేషన్ కార్డు లబ్ధిదారులు వాపోతున్నారు.

### జిల్లాలో రేషన్ సరుకుల పంపిణీ

జిల్లా వ్యాప్తంగా ప్రతీ నెల బియ్యం, కిరోసిన్ వంటి సరుకులను పంపిణీ చేసేందుకు 578 చౌక ధర దుకాణాలు ఉన్నాయి. రేషన్ కార్డులు 2,46,136లకు గాను 2,28,573 ఆహార భద్రత కార్డులు, 16,467 అంత్యోదయ కార్డులు, 1091 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. ప్రతీ నెల 5431 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని, 3.24 లక్షల లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తున్నారు. రేషన్ కార్డుల స్థానంలోకొత్తగా ముద్రించిన కార్డులు ఇవ్వడంతో పాటు కొత్తగా దరఖాస్తులు ఇచ్చిన వారికి కూడా రేషన్ కార్డులు ఇవ్వా ల్సి ఉంటుంది. ఆగస్టు రెండ వారం వరకు ఈ పాస్ విదానం అమలు చేస్తే కొత్త కార్డులు ఇవ్వడానికి మరో ఆరు నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. అంత వరకు రేషన్ కార్డుల జారీ లేనట్లేనని లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు.

# పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగానే రసీదు తీసుకోవాలి

**మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ రాజ్‌కుమార్**

**తాడ్వాయి :** పోలీసు స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వగానే రసీదు తీసుకోవాలని మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ రాజ్‌కుమార్ తెలిపారు. తాడ్వాయి మండలం ఎర్రాపహడ్‌లో శుక్రవారం నిర్వహించిన న్యాయచైతన్య అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఎవైన సమస్యలుగాని, గోడవలుగాని పెట్టుకోని పోలీసు స్టేషన్ వెళ్లినప్పుడు స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వగానే అడిగి రసీదు తీసుకోవాలని ఆయన వివరించారు. రసీదు తీసుకుంటే పిర్యాదు దారులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి శనివారం కోర్టులో లోక్ అదాలథ్ ఉంటుందని లోక్ అదాలథ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. లోక్ అదాలథ్‌లో కేసులు ఉన్న ఇరువర్గాల వారు ఒప్పందం చేసుకున్నట్లయితే కేసులు కొట్టివేయబడుతాయన్నారు. క్రిమినల్ కేసుల్లో ఒక వ్యక్తిపై దాడి జరిగినప్పుడు వెంటనే దాడికి గురైన వ్యక్తి పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయాలని ఆయన కోరారు. చేసిన పిర్యాదుకు పోలీసులు న్యాయం చేయకుంటే జిల్లా పోలీసు అధికారిని సంప్రదించాలన్నారు. జిల్లా పోలీసు అధికారి సైతం న్యాయం చేయనట్లయితే కోర్టును ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి కోర్టు తరుపున న్యాయ సేవా కమిటీ సలహాదారుడు ఉంటాడన్నారు. ఆయనకు చిన్నచిన్న విషయాలపై, తగాదాలపై సంప్రదిస్తే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమా గొనోల్ల పోతాగౌడ్, ఎంపీటీసీ ఏనుగు లింగారెడ్డి, ఉప సర్పంచ్ జలేందర్‌రెడ్డి, గంగారాం, న్యాయవాదులు పాల్గొన్నారు.



తాడ్వాయి మండలం ఎర్రాపహడ్‌లో మాట్లాడుతున్న మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ రాజ్‌కుమార్

# ప్రపంచ పోలీసు క్రీడల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్

**కామారెడ్డి:** ప్రపంచ పోలీసు క్రీడలు యూనైటేడ్ స్టేట్ ఆఫ్ అమెరికాలోని లాస్ ఎంజిల్స్‌లో జరిగిన క్రీడల్లో 400ల మీటర్ల విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీసు కానిస్టేబుల్ మహ్మద్ బాబా బ్రాంజ్ మేడల్‌ను సాధించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒకరే పాల్గొని బ్రాంజ్ మేడల్ సాదించి ప్రపంచ వ్యాప్తంగా కామారెడ్డి జిల్లా పేరును నిలిపినందుకు కామారెడ్డి జిల్లా పోలీసులు శుక్రవారం ఆయనను అభినందించారు.



మెడల్ సాధించిన కానిస్టేబుల్ బాబా

## కోదండరాంపై ప్రివెంట్ కేసు నమోదు

**కామారెడ్డి:** భిక్కనూరు పోలీసు స్టేషన్‌లో ప్రొ. కోదండరాంపై ప్రివెంట్ 151 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని ఎస్పీ శ్వేతారెడ్డి తెలిపారు. అమరవీరుల స్ఫూర్తి యాత్ర సందర్భంగా విద్యార్థులకు, టీఆర్ఎస్ నాయకులకు మధ్య జరిగిన ఘటనలో ఇరు వర్గాల వారు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై దాడి చేశారని విద్యార్థి సంఘ నాయకుడు భాను ప్రసాద్ ఫిర్యాదు మేరకు విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసిన వారిలో టీఆర్ఎస్ నాయకులు నిట్టు వేణుగోపాల్‌రావు, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, హంజాద్, ఖధీర్, సలీం, మక్‌సూద్, రమేష్, నరేష్‌రెడ్డి, పరశురాంగౌడ్, శేఖర్, గర్గుల సాయాగౌడ్, తుంబాల రవి, ముప్పారపు ఆనంద్, బాలకిషన్ గౌడ్, అఫీజ్‌తో పాటు మరో ముప్పై మంది టీఆర్ఎస్ నాయకులపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు విద్యార్థి నాయకులు ఐరేసి సందీప్, పృథ్వీరాజ్, ప్రకాశ్‌నాయక్, భానుప్రసాద్, వడ్ల రాకేష్, భరత్, తుమ్మల లక్ష్మన్, దశరథ్, బాలరాజ్, నర్సింహరెడ్డిలపై ఫిర్యాదు చేశారు.

# చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు

**మాచారెడ్డి :** మాచారెడ్డి మండల కేంద్రంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సాముహిక కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆలయంలో కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరతులు, అభిషేకాలు వంటి కార్యక్రమాలతో పాటు కుంకుమార్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నేడు ఆలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం ఉదయం 11 గంటలకు ఉంటుందని ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభురామచంద్రం, పూజారులు శ్రీనివాస చార్యులు, పరందామ చార్యులు, నర్సింహచార్యులు, సంజీవచార్యులు, సిబ్బంది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్న దృశ్యం